# మన క్రాంతి

KR TV

ఇది వాస్తవ పత్రిక...








Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 01 సంచిక 164 | గురువారం 15మే 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 వెల: 3 రూ/-



2 లో

## డ్రోన్ దాడులకు కౌంటర్‌గా భార్గవాస్త్ర

- స్వదేశీ పరిజ్ఞానంతో సోలార్ డిఫెన్స్, ఏరోస్పేస్ లిమిటెడ్ రూపొందించిన సిస్టమ్
- ఒడిశాలోని గోపాల్‌పూర్‌లో మూడు విజయవంతమైన పరీక్షలు
- 2.5 కిమీ దూరంలో లక్ష్యాలను హిట్ చేయగల మైక్రో క్షిపణి వ్యవస్థ
- ఒకేసారి 64 మైక్రో క్షిపణులు ప్రయోగించగల సాంకేతికత



### ప్రాజెక్టు ఎలా కట్టకూడదో

# కాళేశ్వరంను చూసి నేర్చుకోండి

## : సీఎం రేవంత్ రెడ్డి

- కాళేశ్వరం - ఒక చీకటి ముద్రగా మిగిలిన ప్రాజెక్టు
- ప్రాజెక్టు ఎలా కట్టకూడదో కాళేశ్వరం ఉదాహరణ
- లక్ష కోట్ల ప్రాజెక్టు, 50 వేల ఎకరాలకూ నీరు లేదు
- నీటి కోసం ఉద్యమం - అవినీతితో నష్టమైపోయిన ఆశయం
- ఇంజనీర్ల పని నాయకులు చేయరాదు

- కాళేశ్వరం మీద సీఎం ఘాటు విమర్శలు

**నీళ్లు మన నాగరికత అని, దాని కోసమే తెలంగాణ ఉద్యమం పుట్టిందని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. బుధవారం జలసౌధలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కాబోతున్న అందరికీ అభినందనలు తెలియజేశారు.**

**ఇది ఉద్యోగం కాదు.. ఒక భావోద్వేగం.. ఆ భావోద్వేగానికి మీరే ప్రతినిధులు. భావోద్వేగంతో కొన్ని పార్టీలు రాజకీయ లబ్ది పొందాయి. రూ. 2 లక్షల కోట్లు ఖర్చుపెట్టినా తెలంగాణలో ఉమ్మడి రాష్ట్రంలో మొదలు పెట్టిన ప్రాజెక్టులు పూర్తి కాలేదు.**

తెలంగాణ వచ్చి పదేళ్లయినా ప్రాజెక్టులు ఇంకా ఎందుకు పూర్తి కాలేదు. ఆ నిధులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయి?, మేధావులు, ఉద్యోగులు ఈ విషయంపై ఆలోచన చేయాలి. ప్రాజెక్టులను పూర్తి చేయాలనే సంకల్పంతో మా ప్రభుత్వం పనిచేస్తుంది. అందుకే నీటిపారుదల శాఖలో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తున్నాం. ఈ పదిహేను నెలల్లో ఒక నీటిపారుదలశాఖలోనే 1161 ఉద్యోగా ఖాళీలను భర్తీ చేశాం. అత్యంత ప్రాధాన్యమైన శాఖ నీటిపారుదల శాఖ. అందుకే ఆనాడు ఇరిగేషన్ ప్రాధాన్యతగా తీసుకుని నెహ్రూ సాగునీటి ప్రాజెక్టులు కట్టారు .గతంలో కట్టిన సాగునీటి ప్రాజెక్టులు ఎన్ని ఉపద్రవాలు వచ్చినా ఇప్పటికీ చెక్కు చెదరలేదు. కానీ కాళేశ్వరం మూడేళ్ళలోనే కట్టడం, కూలడం రెండూ జరిగిపోయాయి. లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరంతో 50 వేల ఎకరాలకు కూడా సాగునీరు ఇవ్వలేకపోయారు. కట్టిన మూడేళ్లలో కుప్పకూలిన ప్రాజెక్టు భూ ప్రపంచంలో కాళేశ్వరం మాత్రమే. ఎలా కట్టకూడదో, ఎలా కడితే ప్రజలకు నష్టం జరుగుతుందో అనే దానికి ఉదాహరణ కాళేశ్వరం. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులు కట్టిన చోట కనీసం సాయిల్ టెస్ట్ చేయలేదు.

80 వేల పుస్తకాలు చదివిన వ్యక్తి ఇంజనీరుగా మారి కట్టిన కాళేశ్వరం పరిస్థితి ఇది. ఇంజనీర్ల పని ఇంజనీర్లే చేయాలి.. రాజకీయ నాయకుల పని రాజకీయ నాయకులే చేయాలి. ఇంజనీర్లు తమ విచక్షణతోనే పనిచేయాలి. పరిమిత జ్ఞానంతో రాజకీయ నాయకులు చెప్పే మాటలు వింటే నష్టపోయేది మీరే. గత ప్రభుత్వ హయాంలో లోపభూయిష్ట నిర్మాణాలతో ప్రాజెక్టులు పూర్తి చేస్తే ఎప్పుడు ఏది కూలుతుందో తెలియని పరిస్థితి. ఎవరి నిర్లక్ష్యంతో ఎస్ఎల్బీసీ పూర్తి కాలేదో అందరికీ తెలుసు.

తెలంగాణ ప్రజల బిగ్గెస్ట్ సెంటు మెంట్ నీళు.. నీళ్లు అందించే సాగునీటి ప్రాజక్టుల నిర్మాణంలో జాగ్రత్తలు పాటించాలి. గ్రూప్ వన్ నియామకాలను అడ్డుకోవడం వెనక ఉన్న రాజకీయ నాయకులు ఎవరో తెలుసు. త్వరలోనే గ్రూప్స్ ఉద్యోగాల నియామకాలు పూర్తి చేస్తాం' అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.


2 లో

## పదవులన్నీ బంధువులకేనా?

- గాంధీ భవన్‌లో మహిళా కాంగ్రెస్ నేతల ఆందోళన
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌పై మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు సంచలన ఆరోపణలు
- రాహుల్ గాంధీ నారీ న్యాయం ఎక్కడ పోయిందని ప్రశ్నించిన సునీతా రావు


2 లో

## సంపద సృష్టించి ప్రజలకు అందించాలి

### : ఏపీ సీఎం చంద్రబాబు


2 లో

ప్రపంచంలో అత్యధిక యువజన శక్తి భారత్‌దే అని, దీన్ని సద్వినియోగం చేసుకుని సమర్థమైన సమాజ నిర్మాణం జరగాలన్నది తన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. విజయవాడలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జరిగిన టెక్ ఎఐ కాంక్లేవ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన, సాంకేతికతతో సమాజాన్ని అభివృద్ధి పథంలో నడిపించాల్సిన అవసరాన్ని వివరించారు.

## అందగత్తెల కోసం రోడ్డు పక్కన పేద ప్రజల షాపులను కూలుస్తారా - రాకేష్ రెడ్డి

- "అందగత్తెల కోసం పేదల జీవనాధారాలు నాశనమా?" అని ప్రశ్నించిన రాకేష్ రెడ్డి
- రాష్ట్ర అభివృద్ధికి అందమైన పాలన అవసరం, అంతే గానీ అందాల పోటీలు కావు
- ప్రభుత్వం ప్రజల సంక్షేమంపై దృష్టి పెట్టాలని డిమాండ్

## త్వరలోనే బీఆర్ఎస్ కాంగ్రెస్ లో విలీనం

### - బీజేపీ మాజీ ఎమ్మెల్యే

2 లో

బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలతో రాష్ట్ర రాజకీయ వర్గాలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాయి. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, "కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రహస్య ఒప్పందం కుదిరింది" అంటూ తీవ్ర ఆరోపణలు చేశారు.

హరీష్ రావు ఇటీవల చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, "నేను కేసీఆర్ నాయకత్వంలో పని చేశాను, కేటీఆర్ నాయకత్వంలో కూడా చేస్తాను" అని చెప్పడంలో ఆంతర్యం ఉందని వ్యాఖ్యానించారు. దీని వెనక కాంగ్రెస్–బీఆర్ఎస్ పొత్తు ఉన్నదని, దాని ఫలితంగానే ముఖ్యమంత్రి మార్పు జరిగే అవకాశముందని తెలిపారు. జూన్ 2 లేదా డిసెంబర్ 9న బీఆర్ఎస్ కాంగ్రెస్‌లో విలీనమై, కేసీఆర్ సీఎం పీఠాన్ని మళ్లీ చేపడతారని సంచలనంగా ప్రకటించారు.

## భారీ అప్పుల్లోనూ సంక్షేమానికి తడబాటులేదు

- ఆదాయం లేకపోయినా సంక్షేమం కొనసాగుతుంది
- రూ.7 లక్షల కోట్ల అప్పులు చేసి ఖాళీ రాష్ట్రాన్ని విడిచిపోయిందని బీఆర్ఎస్‌పై విమర్శ
- ఇందిరమ్మ ఇళ్లకు భారీ కేటాయింపు
- యువత కోసం రూ.9,000 కోట్లతో 'రాజీవ్ యువ వికాసం' ప్రారంభం
- ఆదివాసీలకు 'ఇందిర సౌర వికాసం' పథకం


2 లో


2 లో


## పాక్-తుర్కియే దోస్తీ గొప్పది

### : తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్

భారత్–పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తలు నెలకొన్న సమయంలో తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. పాక్ లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ .. తదనంతర పరిణామాల అనంతరం ఎర్డోగాన్ తొలిసారి నోరు విప్పారు. పాకిస్తాన్ తో తమ స్నేహ బంధం గొప్పదని కొనియాడారు.

### నేటి మాట

నువ్వు ధైర్యంగా
ఒక అడుగు ముందుకు వేస్తే..
విజయం పది అడుగులు
ముందుకు వస్తుంది.



- రవీంద్రనాథ్ ఠాగూర్

## ప్రభుత్వానికి బుల్డోజర్ కంపెనీలతో రహస్య ఒప్పందం ఉందా..?

### రాహుల్ గాంధీకి కేటీఆర్ ప్రశ్నలు..


2 లో

తెలంగాణలో వరంగల్ నగరంలో పేదల ఇళ్లపై నిర్వహించిన బుల్డోజర్ దాడులపై టీఆర్ఎస్ నేత కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ఈ ఘటనలపై సోషల్ మీడియా వేదికగా స్పందించిన కేటీఆర్, కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీకి నేరుగా ప్రశ్నలు సంధించారు.

"హలో రాహుల్ గాంధీ, మీ ప్రభుత్వానికి బుల్డోజర్ కంపెనీలతో రహస్య ఒప్పందమా?" అంటూ కేటీఆర్ తన పోస్ట్‌ను ప్రారంభించారు. పేదల ఇళ్లపై వరుసగా జరుగుతున్న కూల్చివేతలు అమానవీయమని, జీవనోపాధి మీదే దాడి జరుగుతోందని పేర్కొన్నారు.

వరంగల్‌లో రోడ్డుకి ఆనుకుని ఉన్న ఇళ్లను ఎందుకు కూల్చారు? మిస్ వరల్డ్ పోటీకి మార్గాన్ని అందంగా చూపించడానికేనా ఈ చర్యలు? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఇది ప్రజాపాలనకు విరుద్ధమని విమర్శించారు.

## ఆపరేషన్ కగార్ ఆగదు

### మావోయిస్టులకు కఠిన హెచ్చరిక: అమిత్ షా

- ఛత్తీస్‌గఢ్–తెలంగాణ సరిహద్దుల్లో మావోయిస్టులపై ఆపరేషన్ కగార్ కొనసాగింపు
- 2026 నాటికి దేశాన్ని నక్సలైట్ రహితంగా మార్చాలన్న లక్ష్యం
- ఆపరేషన్ కార్పొరేట్ ప్రయోజనాల కోసం కాదు – జాతీయ భద్రత కోసం అని స్పష్టం


2 లో

ఆపరేషన్ కగార్ ఆపే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా బుధవారం స్పష్టం చేశారు. ఛత్తీస్‌గఢ్ మరియు తెలంగాణ సరిహద్దుల్లో కొనసాగుతున్న ఈ ఆపరేషన్ నక్సలైటిజం నిర్మూలనకు కీలకమని తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల కర్రెగుట్టలలో జరిగిన సెర్చ్ ఆపరేషన్‌లో 31 మంది మావోయిస్టులు హతమయ్యారని వెల్లడించారు

KR TV మన క్రాంతి ఇది వాస్తవ పత్రిక...



# డ్రోన్ దాడులకు కౌంటర్‌గా భార్గవాస్త్ర

ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ తరచూ డ్రోన్లతో దాడులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో భారత్, డ్రోన్ దాడులను సమర్థంగా ఎదుర్కొనేందుకు 'భార్గవాస్త్ర' అనే కౌంటర్ డ్రోన్ సిస్టమ్‌ను అభివృద్ధి చేసింది.
ఈ వ్యవస్థను సోలార్ డిఫెన్స్, ఏరోస్పేస్ లిమిటెడ్ స్వదేశీ సాంకేతికతతో తయారు చేసింది. భారత్ తాజాగా దీనిని ఒడిశాలోని గోపాల్‌పూర్‌లో గల సీవార్డ్ ఫైరింగ్ రేంజ్‌లో మూడు విడతలుగా పరీక్షించింది. ప్రతి పరీక్షలోను భార్గవాస్త్ర టార్గెట్‌ను అత్యధిక కచ్చితత్వంతో ఛేదించగలిగింది.
భార్గవాస్త్ర వ్యవస్థ 2.5 కిమీ దూరంలోని లక్ష్యాలను ఛేదించగలదు. ఇంకా 6 కిమీ పరిధిలోని చిన్న డ్రోన్లను గుర్తించి, గైడెడ్ మైక్రో బాంబుల ద్వారా వాటిని అణిచివేస్తుంది. ఈ సిస్టమ్ ఒకేసారి 64 మైక్రో క్షిపణులను ప్రయోగించగల సామర్థ్యం కలిగి ఉండడం విశేషం.
ఎక్కువగా మొబైల్‌గా, వేగంగా తరలించదగిన ఈ టెక్నాలజీ, భారత ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ కోసం రూపొందించిన మొట్టమొదటి మైక్రో క్షిపణి ఆధారిత కౌంటర్ డ్రోన్ వ్యవస్థగా ప్రత్యేకతను సంతరించుకుంది.

# అందగత్తెల కోసం రోడ్డు పక్కన పేద ప్రజల షాపులను కూలుస్తారా - రాకేష్ రెడ్డి

తెలంగాణలో వరంగల్ మరియు నాగర్‌కర్నూల్ వంటి ప్రాంతాల్లో రోడ్డు పక్కన ఉన్న పేద ప్రజల షాపులను అధికారులు కూల్చివేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ చర్యల వల్ల వందలాది కుటుంబాలు తమ జీవనాధారాలను కోల్పోయినట్లు తెలుస్తోంది.
ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. "అందగత్తెల కోసం పేదల షాపులను కూల్చడం ఏమిటి?" అని ఆయన తీవ్రంగా ప్రశ్నించారు. "రాష్ట్రానికి నిజమైన అందం అందగత్తెలతో కాదు, మంచి పాలనతో వస్తుంది," అని అన్నారు.
రాష్ట్రవ్యాప్తంగా కట్టడాల కంటే కూల్చివేతలు ఎక్కువగా జరుగుతున్నాయని, హైదరాబాద్, వరంగల్, నాగర్‌కర్నూల్ వంటి ప్రాంతాల్లో పేద ప్రజలపై ప్రభుత్వ చర్యలు అధికమవుతున్నాయని ఆరోపించారు. "కేటీఆర్ ప్రజలకు ఎస్400 మిస్సైల్‌లా రక్షణగా ఉన్నారు" అని వ్యాఖ్యానించారు. అందాల పోటీలు వంటి కార్యక్రమాలపై మక్కువ చూపడం సరైన దిశ కాదని పేర్కొన్నారు.
రైతుబంధు నిధుల్లేవని చెబుతూ, అందాల పోటీకి మాత్రం రూ. 200 కోట్ల ఖర్చు పెట్టారని విమర్శించారు. గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఫార్ములా ఈ రేసును నిర్వహించినప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేయడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ రేసుతో రాష్ట్రానికి 700 కోట్ల పెట్టుబడులు వచ్చాయని నీల్సన్ సంస్థ చెప్పిన విషయాన్ని కూడా ఆయన గుర్తు చేశారు.
"అందగత్తెల కోసం చేసే ఖర్చు కన్నా, ప్రజల సంక్షేమం, వ్యవసాయం, పేదల జీవనోపాధి పై ఖర్చు చేయడం రాష్ట్రాభివృద్ధికి నిజమైన దారి," అని ఆయన స్పష్టం చేశారు.

# మనుషులకు ఆధార్ తరహాలో పశువులకు గోధార్..

## ఏపీ ప్రభుత్వం కసరత్తు!

పశు సంవర్ధక శాఖలో కీలక మార్పులు చెయ్యడానికి ఏపీ ప్రభుత్వం రెడీ అవుతోంది. మనుషులకు ఆధార్ తరహాలో పశువులకు గోధార్‌పై కసరత్తు చెయ్యాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. పశు సంవర్ధక శాఖ కాంక్లేవ్‌లో స్టార్టప్ ప్రతినిధులు వివిధ అంశాలను సీఎంకు వివరించారు. బుధవారం ఉదయం విజయవాడలో స్టార్టప్ కంపెనీలతో ముఖ్యమంత్రి ముఖాముఖి నిర్వహించారు.

మనుషులకు ఆధార్ లాగా పశువులకు గోదార్‌ను తెస్తున్నట్టు స్టార్టప్ కంపెనీలు సీఎం చంద్రబాబుకు ప్రజెంటేషన్ ఇచ్చాయి. దీనిపై ఆసక్తి చూపిన చంద్రబాబు.. తిరుపతి జిల్లాను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోవాలని సూచించారు. తిరుపతి జిల్లాలోని అన్ని పశువులకు గోదార్ అనుసంధానం చేయాలన్నారు. కోళ్లకు వచ్చే వ్యాధులను గుర్తించటం, వాటి ఆరోగ్య విషయాలు తెలుపటంపై ప్రత్యేక యాప్ తీసుకురావాలని సీఎం చంద్రబాబు స్టార్టప్ కంపెనీలకు కోరారు.

# పాక్-తుర్కియే దోస్తీ గొప్పది : తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్

భారత్-పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తలు నెలకొన్న సమయంలో తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. పాక్ లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ .. తదనంతర పరిణామాల అనంతరం ఎర్డోగాన్ తొలిసారి నోరు విప్పారు. పాకిస్తాన్ తో తమ స్నేహ బంధం గొప్పదని కొనియాడారు. నిజమైన స్నేహానికి పాక్ నిదర్శనం అన్నారు. భవిష్యత్తులో కూడా తమ స్నేహం కొనసాగుతుందని, తమ స్నేహితుడికి ఎలాంటి అవసరం వచ్చినా తాము ముందుంటామని పేర్కొన్నారు.

పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ను తమకు ఎంతో విలువైన మిత్రుడిగా ఆయన అభివర్ణించారు. కాగా భారత్-పాక్ యుద్ధం లో తుర్కియే పాక్ వైపు నిలిచింది. అంతేకాకుండా ఆయుధాల సహాయం, సైన్యం సహాయం కూడా చేసింది. దీంతో భారత్ లో "బాయ్ కాట్ తుర్కియే" నినాదం ఊపందుకుంది. ఈ నేపథ్యంలో తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్ చేసిన వ్యాఖ్యలు భారత్ కు పుండు మీద కారం చల్లినట్టు మరింత రెచ్చగొట్టేలా ఉన్నాయని నిపుణులు భావిస్తున్నారు.

# "సంపద సృష్టించి, ప్రజలకు అందించాలి ": ఏపీ సీఎం చంద్రబాబు

ప్రపంచంలో అత్యధిక యువజన శక్తి భారత్‌దే అని, దీన్ని సద్వినియోగం చేసుకుని సమర్థమైన సమాజ నిర్మాణం జరగాలన్నది తన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. విజయవాడలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జరిగిన టెక్ ఏఐ కాంక్లేవ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన, సాంకేతికతతో సమాజాన్ని అభివృద్ధి పథంలో నడిపించాల్సిన అవసరాన్ని వివరించారు.
ప్రభుత్వ%-%ప్రైవేట్ భాగస్వామ్యంతో అభివృద్ధి
"గతంలో రహదారులు గుంతలతో నిండిపోయినప్పటికీ, ఇప్పుడు ప్రభుత్వ%-%ప్రైవేట్ భాగస్వామ్యంతో జాతీయ రహదారుల అభివృద్ధి జరుగుతోంది," అని తెలిపారు. ఇదే భాగస్వామ్యం ఐటీ రంగంలో కూడా విజయవంతమైందని చెప్పారు.
సాంకేతికత అందరికీ అందుబాటులోకి
"ఇప్పుడు సాంకేతికత అందరికీ అందుబాటులో ఉంది. దీన్ని సమర్థంగా వినియోగించుకోవాలి. నిత్యం నేర్చుకోవడం ద్వారా సమర్థత పెంచుకోవాలి," అన్నారు. తాను ఎప్పుడూ విద్యార్థిగానే ఉండేందుకు సిద్ధంగా ఉంటానని తెలిపారు.
సమాజానికి తిరిగి ఇవ్వాలన్న తీర్మానం
"సంపద సృష్టించి, ప్రజలకు పంచాలి. పేదరికం లేని సమాజం లక్ష్యం. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తూనే ఉన్నాం. మనం మాత్రమే బాగుండటం సరిపోదు %-% తిరిగి సమాజానికి ఇవ్వాలన్న ఆలోచన ఉండాలి" అని సీఎం పేర్కొన్నారు.
చంద్రబాబు ప్రసంగంలో యువత, సాంకేతికత, అభివృద్ధి, సమాజపట్ల బాధ్యత అనే అంశాలు స్పష్టంగా ప్రతిఫలించాయి.

# భారీ అప్పుల్లోనూ సంక్షేమానికి తడబాటులేదు

రాష్ట్రానికి తగిన ఆదాయం లేని సమయంలోనూ సంక్షేమ పథకాలపై నిష్టగా కొనసాగుతున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని ఎర్రుపాలెంలో మీడియాతో మాట్లాడిన ఆయన, అప్పుల భారాన్ని భరిస్తూనే ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు.
గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనను ఉద్దేశిస్తూ, నిరుపేదలకు ఇళ్లు ఇస్తామని చెప్పి నెరవేర్చలేకపోయారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేసినట్లు చెప్పారు. ఇందుకు రూ.22,500 కోట్లను వెచ్చిస్తున్నామని, నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరగుతుందని హామీ ఇచ్చారు.
రాష్ట్రాన్ని బీఆర్ఎస్ రూ.7 లక్షల కోట్ల అప్పులతో ఖాళీ చేసి వెళ్లిపోయిందని ఆయన ఆరోపించారు. అయినప్పటికీ, కొత్త ప్రభుత్వం 90 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం అందిస్తూ సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు రూ.9,000 కోట్లతో 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. జూన్ 2న లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించనున్నట్లు వెల్లడించారు.
ఈ పథకానికి సంబంధించిన సిబిల్ స్కోర్ అసత్య ప్రచారాలను నమ్మవద్దని యువతకు విజ్ఞప్తి చేశారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కోసం రాష్ట్రం ఏటా రూ.12,500 కోట్లు ఖర్చు చేస్తోందని, పన్నుల భారం లేకుండా సంక్షేమాన్ని కొనసాగించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.
త్వరలో 'ఇందిర సౌర గిరిజన వికాసం' పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పథకం ద్వారా ఆదివాసీ రైతులకు బోర్లు, సోలార్ పవర్ పంప్‌సెట్లు, డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థలను అందించనున్నామని చెప్పారు. ఈ నెల 18న నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించనున్నారని వెల్లడించారు.

# పదవులన్నీ బంధువులకేనా?

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీలో మహిళా నేతలకు పదవులు దక్కడం లేదని విమర్శలు మోగుతున్నాయి. తాజాగా, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. పార్టీ కమిటీల్లో సీనియర్ మహిళా నేతలకు ప్రాధాన్యం లేకుండా పోతుందంటూ, పదవులన్నీ తన కుటుంబ సభ్యులకు కేటాయిస్తున్నాడని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.
హైదరాబాద్ గాంధీ భవన్‌లోని మహేశ్ గౌడ్ కార్యాలయం ఎదురుగా, మహిళా నేతలతో కలిసి సునీత రావు ధర్నా నిర్వహించారు. పార్టీ కోసం కష్టపడ్డ మహిళలు పట్టించుకోబడటం లేదని, నామినేటెడ్ పోస్టులకైనా అవకాశాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.
"రాహుల్ గాంధీ నారీ న్యాయం నినాదం ఏమైంది?" అని ప్రశ్నించిన సునీత రావు, తన అధ్యక్షతన మహిళా కాంగ్రెస్ 241 కార్యక్రమాలు నిర్వహించిందని గుర్తు చేశారు. పార్టీ తన పని తీరును నమ్మి గోషామహల్ టికెట్ ఇచ్చిందని, కానీ ఎన్నికల్లో గెలిచినా ఓడినా మహిళలకు పదవులలో అన్యాయం జరుగుతోందని చెప్పారు. ఓడిపోయిన వారికి కార్పొరేషన్ పదవులు ఇవ్వగా, పనిచేసిన వారికి నామినేటెడ్ హోదాలే లేకుండా పోయాయని గతంలోనే విమర్శించిన విషయాన్ని మళ్లీ ప్రస్తావించారు.

# కీలక పాత్ర పోషించేందుకు ఏపీ సిద్ధం

## : కేంద్రానికి నివేదిక ఇచ్చిన మంత్రి రామ్మోహన్ నాయుడు

దేశ సముద్ర ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషించేందుకు ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని రాష్ట్ర పౌర విమానయాన శాఖ మంత్రి కిన్జరాపు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర షిప్పింగ్ శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్‌తో సమావేశమైన ఆయన, రాష్ట్ర తీరప్రాంత అభివృద్ధిపై కీలక సూచనలు చేశారు.
"ఆంధ్రప్రదేశ్‌కు 974 కిలోమీటర్ల సుదీర్ఘ తీర రేఖ ఉంది. దీన్ని లాజిస్టిక్ హబ్‌గా మార్చేందుకు సమర్థవంతమైన ప్రణాళిక అవసరం," అని మంత్రి రామ్మోహన్ నాయుడు వివరించారు. రాష్ట్రంలో 42 లక్షలకుపైగా మత్స్యకారుల జీవనాధారం సముద్రంపై ఆధారపడి ఉందని తెలిపారు.
లాజిస్టిక్స్ హబ్‌గా మారే దిశగా అడుగులు
లాజిస్టిక్స్ అభివృద్ధిలో భాగంగా ఉప్పు భూముల వినియోగాన్ని ఆప్టిమైజ్ చేయాల్సిన అవసరాన్ని ఆయన కేంద్రానికి వివరించారు. "ఓడరేవుల అభివృద్ధి ద్వారా రాష్ట్రం సముద్ర ఆర్థిక వ్యవస్థకు కేంద్రబిందువుగా మారగలదు. మెరైన్ ఇన్నోవేషన్‌ను ప్రోత్సహించేలా మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయాలి" అని మంత్రి సోనోవాలును కోరారు.
శ్రీకాకుళంలో నౌకాశ్రయం అభివృద్ధిపై చర్చ
శ్రీకాకుళం జిల్లాలో నౌకాశ్రయం, ఓడరేవుల మౌలిక సదుపాయాలపై ప్రత్యేకంగా చర్చ జరిపారు. సమావేశానికి రాష్ట్ర పరిశ్రమలు, మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి యువరాజ్ కూడా హాజరయ్యారు.
చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా రాష్ట్ర అభివృద్ధికి నడుం బిగిస్తోంది. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో చర్యలు కొనసాగుతున్నాయి.

# ప్రతీ ఏటా ఐదు లక్షల ఎకరాలు ఆయకట్టు సృష్టించాలని టార్గెట్ పెట్టుకున్నాం



తెలంగాణ రాష్ట్రంలో కొన్ని ముఖ్యమైన విషయాలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంత్రివర్గ సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన రాష్ట్రంలో ముఖ్యమైన ఇంజనీరింగ్ వారసత్వం, జలసౌధ, ప్రభుత్వ ఉద్యోగాలు, మరియు ప్రాజెక్టుల స్థితి గురించి మాట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలంగాణలో ఉద్యోగుల బలోపేతం కోసం చర్యలు తీసుకుంటామని చెప్పారు. నూతనంగా ఉద్యోగాలు పొందుతున్న వారికి అభినందనలు. మీరు గొప్ప ఇంజనీర్‌ల వారసత్వం పొందుతున్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య భారత రత్న అందుకున్నారు, అలాంటి వారికే మీరు వారసులు అని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రంలో నిర్లక్ష్యంతో ప్రాజెక్టులు ఆలస్యం అవుతున్నాయని, ప్రజల పర్యవసానాన్ని ఎదుర్కొంటున్నామని సీఎంలు వ్యాఖ్యానించారు. "గత పాలకులు నిధులు, నీళ్లు అంటూ భావోద్వేగాలను పెంచారు, కానీ 2 లక్షల కోట్లు ఖర్చు చేసి కూడా సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కాలేదు," అని ఆయన తెలిపారు. రాష్ట్రంలో చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు గత మూడు సంవత్సరాల్లో కూలిపోయిందని ఆయన అన్నారు. "లక్ష కోట్లు ఖర్చు చేసి, 50 వేల ఎకరాలకు కూడా నీళ్లను అందించలేకపోయారు. ఇది ఎంతో నెగటివ్ ఫలితం," అని మంత్రి తీవ్ర విమర్శలు చేశారు.
రాజకీయ నాయకులు, ఇంజనీర్‌ల విధులు విడదీయాలి, ప్రాజెక్టులు సరిగ్గా చేయడంలో అధికారులకు బాధ్యత వహించాలి అని మంత్రి సూచించారు. "కాళేశ్వరం వంటి ప్రాజెక్టు కావడాన్ని చూసి, ఇంజనీర్లు మళ్ళీ నాణ్యత పెంచేందుకు పనిని చేపట్టాలని," ఆయన అభిప్రాయపడ్డారు. గత పాలకులు చేసిన నిర్ణయాల వల్ల సీతారామ ప్రాజెక్టు పిల్లర్లు కూడా కూలిపోతున్నాయి. ప్రతీ ఎకరం నీళ్లను సక్రమంగా అందించే ప్రాజెక్టు అవసరం అన్నారు మంత్రి.

# త్వరలోనే బీఆర్ఎస్ కాంగ్రెస్ లో విలీనం

## - బీజేపీ మాజీ ఎమ్మెల్యే

బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలతో రాష్ట్ర రాజకీయ వర్గాలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాయి. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, "కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రహస్య ఒప్పందం కుదిరింది" అంటూ తీవ్ర ఆరోపణలు చేశారు.
హరీష్ రావు ఇటీవల చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, "నేను కేసీఆర్ నాయకత్వంలో పని చేశాను, కేటీఆర్ నాయకత్వంలో కూడా చేస్తాను" అని చెప్పడంలో ఆంతర్యం ఉందని వ్యాఖ్యానించారు. దీని వెనక కాంగ్రెస్-బీఆర్ఎస్ పొత్తు ఉన్నదని, దాని ఫలితంగానే ముఖ్యమంత్రి మార్పు జరిగే అవకాశముందని తెలిపారు. జూన్ 2 లేదా డిసెంబర్ 9న బీఆర్ఎస్ కాంగ్రెస్‌లో విలీనమై, కేసీఆర్ సీఎం పీఠాన్ని మళ్లీ చేపడతారని సంచలనంగా ప్రకటించారు.
అదే సమయంలో, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. గ్రామాల్లో పేదలు, దళితులు, దివ్యాంగులకు ఇళ్లు రాకపోవడం సిగ్గుచేటన్నారు. ఇందిరమ్మ పథకంపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.
మరోవైపు, ఆపరేషన్ సిందూర్ విజయవంతంగా ముగిసిందని, పాకిస్తాన్‌ను ప్రపంచ సమాజంలో ఏకాకిని చేసిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీదేనని పేర్కొన్నారు. కమ్యూనిస్టులు బీజేపీని ఓడించాలనే లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని, దేశంలో కాలం చెల్లిన కమ్యూనిజానికి ఇక స్థానం లేదని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ఘాటుగా వ్యాఖ్యానించారు.

# ఆపరేషన్ కగార్ ఆగదు - మావోయిస్టులకు కఠిన హెచ్చరిక: అమిత్ షా

ఆపరేషన్ కగార్ ఆపే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా బుధవారం స్పష్టం చేశారు. ఛత్తీస్‌గఢ్ మరియు తెలంగాణ సరిహద్దుల్లో కొనసాగుతున్న ఈ ఆపరేషన్ నక్సలైటిజం నిర్మూలనకు కీలకమని తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల కర్రెగుట్టలలో జరిగిన సెర్చ్ ఆపరేషన్‌లో 31 మంది మావోయిస్టులు హతమయ్యారని వెల్లడించారు.
2024 జనవరిలో ప్రారంభమైన ఆపరేషన్ కగార్‌ను 2026 మార్చి 31 నాటికి ముగించాలనే లక్ష్యంతో కేంద్రం అమలు చేస్తోంది. ఈ ప్రణాళికలో భాగంగా, ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్, మహారాష్ట్రలోని గడ్చిరోలి, ఝార?ండ్‌లోని వెస్ట్ సింఘ్‌భూమ్ ప్రాంతాల్లో భారీగా భద్రతా దళాలు మోహరించబడ్డాయి. సీఆర్పీఎఫ్, కోబ్రా, డీఆర్జీ, రాష్ట్ర పోలీసులు ౦ మొత్తంగా లక్షమంది బలగాలు ౦ డ్రోన్లు, శాటిలైట్ చిత్రాలు, మరియు ఏఐ ఆధారిత టెక్నాలజీని ఉపయోగిస్తూ మావోయిస్టుల ఉనికిని ఖాతరు చేస్తున్నారు.
ఇప్పటివరకు ఈ ఆపరేషన్‌లో 450 మంది మావోయిస్టులు హతమయ్యారని, 7,500 మంది లొంగిపోయారని అమిత్ షా తెలిపారు. మే 10న కర్రెగుట్టలో తాత్కాలిక విరామం వచ్చినప్పటికీ, ఆపరేషన్‌ను తిరిగి కొనసాగిస్తున్నామని ప్రకటించారు.
అయితే కొన్ని వర్గాలు ఈ ఆపరేషన్ కార్పొరేట్ కంపెనీలకు ఆదివాసీ భూములను అప్పగించేందుకు జరుగుతోందని విమర్శిస్తున్నాయి. దీనిపై అమిత్ షా స్పందిస్తూ, "ఇది జాతీయ భద్రత కోసం, మావోయిస్టుల అణచివేతతో పాటు అభివృద్ధిని తీసుకొచ్చే ప్రయత్నం," అని స్పష్టం చేశారు.

# ప్రభుత్వానికి బుల్డోజర్ కంపెనీలతో రహస్య ఒప్పందం ఉందా..?

## రాహుల్ గాంధీకి కేటీఆర్ ప్రశ్నలు..

తెలంగాణలో వరంగల్ నగరంలో పేదల ఇళ్లపై నిర్వహించిన బుల్డోజర్ దాడులపై టీఆర్ఎస్ నేత కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ఈ ఘటనలపై సోషల్ మీడియా వేదికగా స్పందించిన కేటీఆర్, కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీకి నేరుగా ప్రశ్నలు సంధించారు.
"హలో రాహుల్ గాంధీ, మీ ప్రభుత్వానికి బుల్డోజర్ కంపెనీలతో రహస్య ఒప్పందమా?" అంటూ కేటీఆర్ తన పోస్ట్‌ను ప్రారంభించారు. పేదల ఇళ్లపై వరుసగా జరుగుతున్న కూల్చివేతలు అమానవీయమని, జీవనోపాధి మీదే దాడి జరుగుతోందని పేర్కొన్నారు.
వరంగల్‌లో రోడ్డుకి ఆనుకుని ఉన్న ఇళ్లను ఎందుకు కూల్చారు? మిస్ వరల్డ్ పోటీకి మార్గాన్ని అందంగా చూపించడానికేనా ఈ చర్యలు? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఇది ప్రజాపాలనకు విరుద్ధమని విమర్శించారు. అదే సమయంలో, రూ.200 కోట్ల ప్రజాధనాన్ని విందుల కోసం ఖర్చుపెట్టి, పేదల ఇళ్లను నేలమట్టం చేయడం ఎంతవరకు న్యాయమని నిలదీశారు.
ఈ చర్యలు పూర్తిగా అమానవీయంగా ఉన్నాయని, తాను ఈ "సిగ్గులేని" ప్రభుత్వానిది సమాధానాలు కోరుతున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చకు దారి తీస్తున్నాయి.

# కాంగ్రెస్ ఏడాదిన్నర పాలన పాపాలకు ఇది పరాకాష్ట

## : మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి



కాంగ్రెస్ ఏడాదిన్నర పాలన పాపాలకు ఇది పరాకాష్ట అని.. కాంగ్రెస్ ప్రభుత్వం భేషరతుగా తెలంగాణ మహిళలకు క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి సింగిరెడ్డి డిమాండ్ చేశారు. ఇది ఆ మహిళలకు కాదు తెలంగాణ సమాజానికి జరిగిన అవమానమని.. రాష్ట్రంలో రైతులను, పంటల కొనుగోళ్లను గాలికి వదిలేసి అందాల పోటీలు నిర్వహించడ అవివేకమన్నారు. అందులోనూ పక్కన పాకిస్తాన్‌తో యుద్ధం జరుగుతున్నదన్నారు. అయినా, అందాల పోటీల కోసం హైదరాబాద్‌లో చార్మినార్ వద్ద దుకాణాలు మూసివేయించి క్యాట్ వాక్‌లు నిర్వహించారన్నారు.
అందాల పోటీల్లో భాగంగా ప్రపంచ సుందరి పోటీదారుల వరంగల్ పర్యటన కోసం అక్కడ ఫుట్‌పాత్‌పై వ్యాపారాలు చేసుకుని పొట్ట పోసుకుంటున్నారన్నారు. అభాగ్యుల పొట్టగొట్టారని.. ఇప్పుడు అదే వరంగల్ పర్యటనలో ప్రపంచ సుందరి పోటీదారుల కాళ్లను తెలంగాణ మహిళలతో కడిగించడం తెలంగాణకు తీవ్ర అవమానమన్నారు. అప్పుల తెలంగాణ అని అవమానించారన్నారు. అడ్డగోలుగా అప్పులు తెచ్చుకుంటూ ఖర్చు చేస్తున్నారన్నారు. రుణమాఫీ లేదని.. రైతుబంధు రాదు, రైతు బీమా లేదు.. కేసీఆర్ కిట్ రాదన్నారు. న్యూట్రిషన్ కిట్ ఎత్తేశారని.. ఆదాయం లేదని బీద అరుపులు అరుస్తున్నారని మండిపడ్డారు. కానీ అందాల పోటీల పేరుతో అడ్డగోలుగా ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. వాటితో తెలంగాణకు ఒరిగేది సున్నా .. ప్రజల సొమ్మును హారతి కర్పూరంలా ఖర్చు చేస్తున్నారన్నారు.



## గ్రామాలలో ప్రభుత్వ భూములు గుడి బడి స్థిరాస్తులను కాపాడండి

మోత్కూర్ 14మే (క్రాంతి న్యూస్):గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూములను ప్రభుత్వ అధికారులు అసెస్మెంట్ చేసి రికార్డులో ఎక్కించాలి.గ్రామలలో గుడి, బడి, ప్రభుత్వ స్థలాల హద్దులను నిర్ధారించడానికి, ముందుగా ఆ భూములను సర్వే చేసి, వాటిని గుర్తించాలి. ఆ తరువాత, హద్దులను స్పష్టంగా గుర్తించి, ప్లాన్ చేసి, మ్యాప్ చేయాలి. అవసరమైతే, హద్దులను గ్రామసభలో చర్చించి, ప్రజల అభ్యంతరాలను తెలుసుకోవాలి. చివరకు, హద్దులను స్థిరపరచడం ద్వారా, భూమి ఆక్రమణలను నివారించవచ్చు మరియు ప్రభుత్వ భూములను రక్షించవచ్చు అని బీజేపీ మోత్కూరు మండల కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసుధన్ యాదవ్ అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ప్రధాన కార్యదర్శి రదరపు మల్లేశం, గుంటి సతీష్, లేలెల్ల బాలనర్సయ్య, నల్ల పోగుల వెంకటేష్, బత్తిని సతీష్, నాయిని ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



## పిల్లర్ గుంతలో పడి ఇద్దరు చిన్నారులు మృతి..!

హైదరాబాద్ ,14 మే (క్రాంతి న్యూస్ ): హైదరాబాద్ నగర శివారులోని ఉప్పల్ భాగాయత్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. నిర్మాణంలో ఉన్న ఓ భవన స్థలంలో పిల్లర్ కోసం తవ్విన గుంతలో పడి ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. ఈ ఘటన స్థానికులను తీవ్రంగా కలిచివేసింది. మృతిచెందిన బాలురు అర్జున్ (8) కాగా, మరొకరు మణికంఠ (15)గా అదిరికారులు తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా నుంచి కుటుంబంతో పాటు వలస వచ్చిన ఈ చిన్నారులు, ఉప్పల్ లోని కుర్మానగర్ ప్రాంతంలో తాత్కాలిక నివాసం ఉంటున్నారు. వారి తల్లిదండ్రులు అక్కడే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనుల్లో భాగంగా జీవనోపాధి కోసం పనిచేస్తున్నారు. కాగా, ఈ ఇద్దరు చిన్నారులు నిన్న సాయంత్రం నుంచి కనిపించకుండా పోగా.. కుటుంబసభ్యులు మిస్సింగ్ ఫిర్యాదు చేశారు.

రాత్రి నుండి పోలీసులు గాలింపు చేపట్టగా.. ఇవాళ ఉదయం భాగాయత్‌లో కుల సంఘాల భవన నిర్మాణానికి కేటాయించిన స్థలంలో తవ్విన పిల్లర్ గుంతలో అర్జున్ మృతదేహం లభ్యమైంది. ఆ తర్వాత చాలాసేపు అనంతరం మరొక బాలుడు మణికంఠ మృతదేహం లభ్యమైంది. ఈ ఘటనపై పోలీసులు అనేక కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. చిన్నారులు ఆ గుంత వద్ద ఆడుకుంటూ ప్రమాదవశాత్తు పడ్డారా? లేక మరేదైనా అనుమానాస్పద అంశముందా? అనే దానిపై స్పష్టత కోసం విచారణ కొనసాగుతోంది. సంఘటన స్థలానికి హైడ్రా అధికారులు, డిఆర్ఎఫ్ సిబ్బంది, అగ్నిమాపక దళం చేరుకుని గల్లంతైన మణికంఠ కోసం వెతికే చర్యలు కొనసాగిస్తున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే నిర్వహించాలి

**గ్రామాలలో అస్తవ్యస్థంగా పాలన, ఇబ్బందులు పడుతున్న ప్రజలు**



మోత్కూర్,14 మే (క్రాంతి న్యూస్ ):గ్రామ పంచాయితీ సర్పంచుల పదవికాలం 2024 జనవరితో ముగిసిన, ఇప్పటికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక పోవడంతో గ్రామాలలో అభివృద్ధి కుంటు పడిందని, సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. బుధవారం రోజున ఆయన మోత్కూర్ లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ.... గ్రామ పంచాయితీ ఎన్నికల గడవు ముగిసి పదిహేను మాసాలు గడుస్తున్నా, నేటికి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక పోవడంతో, ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ లేక పల్లెల్లో పాలన అస్థవ్యాస్తంగా ఉందని అన్నారు. గ్రామాలలో సర్పంచులు లేక పోవడంతో సమస్యలు ఎవరికీ చెప్పుకోవాలో తెలియక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గ్రామ పంచాయితీ కార్యదర్శులకు ఒక్కరికి మూడు నాలుగు గ్రామాలకు ఇంచార్జ్ లుగా బాధ్యతలు అప్పగించడంతో గ్రామాలలో పారిశుధ్యం, మంచినీటి సమస్యలు ఏర్పడుతుంన్నాయని అన్నారు. రాజ్యాంగ సవరణ 73 ప్రకారం ప్రతి గ్రామ పంచాయితీకి తప్పనిసరిగా ఐదెండ్ల కొక సారి ఎన్నికలు నిర్వహించ వలసి ఉన్నా, బీసీ లకు 42/ శాతం రిజర్వేషన్ కల్పించాలని శాసన సభలో ఆమోదించినప్పటికి కేంద్రం అంగీకరించలేదన్న సాకుతో, ఎన్నికలు నిర్వహించడంలో జాప్యం చేయడం సరికాదని, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేలా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు.

## హైదరాబాద్ నడిబొడ్డున.. మాజీ సీఎం రోశయ్య కాంస్య విగ్రహం.




హైదరాబాద్ నడిబొడ్డున కాంగ్రెస్ నేత, మాజీ సీఎం దివంగత కొనిజేటి రోశయ్య కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని జీహెచ్ఎంసీ నిర్ణయించింది. లక్డీకపూల్‌లో మెట్రో స్టేషన్ సమీపంలోని చౌరస్తాలో విగ్రహ ఏర్పాటును పరిశీలిస్తున్నారు. తొమ్మిది అడుగుల కాంస్య విగ్రహం ఏర్పాటు కోసం బిడ్‌లు ఆహ్వానిస్తూ టెండర్ నోటిఫికేషన్ విడుదల చేశారు.

జూలై 4న రోశయ్య జయంతి సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరించాలని జీహెచ్ఎంసీ భావిస్తోంది జీహెచ్ఎంసీ. ఆలోపు విగ్రహం ఏర్పాటు చేయడంతోపాటు.. ఆ ప్రాంతంలో సుందరీకరణ పూర్తి చేయనున్నట్టు అధికారులు తెలిపారు.
ఇటీవల తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మాజీ ముఖ్యమంత్రి రోశయ్య విగ్రహాన్ని హైదరాబాద్ లో ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అందులో భాగంగా ఈ జయంతికి ఆయన కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు.
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో సుదీర్ఘకాలం పనిచేశారు రోశయ్య. రాజశేఖర్ రెడ్డి సీఎం గా ఉన్నపుడు ఆయనకు నమ్మకస్తునిగా, ముఖ్య సలహాదారుగా ఉన్నారు. మంత్రిగా, ముఖ్యమంత్రిగా, ఆ తర్వాత తమిళనాడు గవర్నర్ గా కూడా సేవలు అందించారాయన.

## హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**మే 20 దేశవ్యాపిత సమ్మెను జయప్రదం చేయండి.**
**- కల్లూరి మల్లేశం సిఐటియు జిల్లా కార్యదర్శి**



మోత్కూరు,14 మే (క్రాంతి న్యూస్ ):హమాలి కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు ) జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బుధవారం రోజున మోత్కూరు మండలంలోని పార్ బాయిల్డ్ రైస్ మిల్లులో హమాలి కార్మికులను కలిసి మే 20 న జరిగే సమ్మె జయప్రదం చేయాలని కరపత్ర ప్రచారం చేసి పోస్టర్ విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా కల్లూరి మల్లేశం మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలి కార్మికులు నిత్య ప్రమాదాలకు గురై చనిపోతున్న వారి కుటుంబాలకు కనీస సహకారం ప్రభుత్వం చేయడం లేదని హమాలి కార్మికుల రక్షణ కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి కార్మికుల 8 పనిగంటల పని దినాన్ని 12 గంటలకు పెంచి లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని మరో వైపు యూనియన్ ఏర్పాటు చేసుకుని హక్కును కూడా ప్రశ్నార్థకం చేశారని విమర్శించారు .ఇప్పటికే ఉన్న భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు కూడా ప్రమాదంలో పడిందని తెలియజేశారు సమస్త కార్మికుల సమస్యలపై జాతీయ కార్మిక సంఘాలు ,స్వతంత్ర ఫెడరేషన్ లు,రాష్ట్ర సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా మే 20న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో ప్రతిరంగం కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని నరేంద్ర మోడీ కార్మిక వ్యతిరేక విధానాలకు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కూరెల్ల నరసింహ వృత్తి సంఘాల నాయకులు వేముల బిక్షం ,మండల కన్వీనర్ సామ శ్రీనివాస్ రెడ్డి ,మండల నాయకులు ఎస్ కే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పాఠశాల కళ్యాణిఖనీ మందమర్రి స్వర్ణోత్సవాల వేడుక లోగోను ఆవిష్కరించిన

### చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్




భద్రాద్రి కొత్తగూడెం , 14 మే (క్రాంతి న్యూస్ ): 1975 వ సంవత్సరం జూన్ నెలలో ప్రారంభమైన సింగరేణి ఎయిడెడ్ ఉన్నత పాఠశాల కళ్యాణిఖనీ ఈ సంవత్సరం 2025 జూన్ నాటికి సరిగ్గా 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నది . ఈ పాఠశాలలో ఇప్పటివరకు సుమారు 40 వేలకు పైగా విద్యార్థులు విద్యను అభ్యసించి దేశ విదేశాలలో అనేక హొదాల్లో స్థిరపడ్డారు సింగరేణి సంస్థలో అనేకమంది విద్యార్థులు ఉన్నతాధికారులుగా సేవలందిస్తున్నారు. ఈ పాఠశాలలో విశాలమైన తరగతి గదులు, పది ఎకరాల స్థలంలో విశాలమైన ఆట స్థలము, చక్కటి త్రాగునీరు సౌకర్యము, ఉచిత మధ్యాహ్న భోజనం ప్రభుత్వం, వారిచే అందిస్తున్న ఉచిత పుస్తకాలు, దుస్తులు అనేక వసతులతో కూడిన సైన్స్ ల్యాబ్, డిజిటల్ ల్యాబ్, లైబ్రరీ ,చక్కటి వసతులతో కూడిన టాయిలెట్స్ ఈ పాఠశాల ప్రత్యేకతలు . ఈ పాఠశాల 2025 జూన్ నాటికి 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న తరుణంలో స్వర్ణోత్సవాలను జరుపుకోనున్న నేపథ్యంలో పాఠశాల స్వర్ణోత్సవాల లోగోను సింగరేణి సంస్థ చైర్మన్ ,మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం ముఖ్యఅతిథిగా విచ్చేసి లోగోను వారి చేతులు మీదుగా ఆవిష్కరించినారు . ఈ కార్యక్రమంలో వారితోపాటు సింగరేణి సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్ వి సూర్యనారాయణ , డైరెక్టర్ ( పా) ,సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ గారు అయినా కే వెంకటేశ్వర్లు, సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి జి శ్రీనివాస్ , సంయుక్త కార్యదర్శి సునీల్ కుమార్ , తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని పాఠశాల లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ,డైరెక్టర్ ( పా) మాట్లాడుతూ పాఠశాల కరస్పాండెంట్ ఎస్ శ్యాంసుందర్ ని హెడ్మాస్టర్ జే పురుషోత్తం ని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను విద్యార్థిని విద్యార్థులను ,వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, ప్రధానోపాధ్యాయులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## బడితెరిచే నాటికి పాఠ్యపుస్తకాలు పూర్తిస్థాయిలో అందిస్తాం

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



భద్రాద్రి కొత్తగూడెం , 14 మే (క్రాంతి న్యూస్ ): పాఠశాల పునః ప్రారంభానికి ముందే పాఠ్యపుస్తకాలను పూర్తిస్థాయిలో పాఠశాలలకు అందించనున్నామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కొత్తగూడెంలోని జిల్లా పాఠ్యపుస్తక గోడౌన్ పరిశీలించిన ఆయన ఇప్పటికే 70 శాతం పాఠ్యపుస్తకాలు జిల్లాకు చేరుకున్నాయని, మిగిలినవి ఈనెల 25 లోపు జిల్లా కేంద్రానికి చేరుకుంటాయని, చేరుకున్న వెంటనే మండలాలకు అక్కడి నుండి పాఠశాలలకు సరఫరా చేస్తామని తెలిపారు. ఈసారి అన్ని రకాల పాఠశాలలకు సంబంధించిన పాఠ్యపుస్తకాలను మండల కేంద్రానికి చేరుస్తామని, అన్ని పాఠశాలల యాజమాన్యాలు ఆయా మండలాల మండల విద్యాశాఖ అధికారి ద్వారా పాఠ్యపుస్తకాలు అందుకోవాలని ఆదేశించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుస్తకాలు పాఠశాలకు సరఫరా అయ్యే సమయానికి పాఠశాలల్లో అందుబాటులో ఉండి పాఠ్యపుస్తకాలను సంగ్రహించి పాఠశాల పునః ప్రారంభం రోజున ప్రతి విద్యార్థికి అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ, నాగరాజశేఖర్, జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్. సతీష్ కుమార్ పాల్గొన్నారు.

## టీటీడీపీ పొలిట్‌బ్యూరో కీలక నిర్ణయాలు..

### పార్టీ కార్యకర్తలకు గుడ్‌న్యూస్..



తెలుగుదేశం పొలిట్‌బ్యూరో.. పార్టీ కార్యకర్తలకు గుడ్‌న్యూస్ చెప్పింది.. ఇప్పటికే పార్టీ సభ్యత్వం తీసుకున్నవారికి బీమా సదుపాయాన్ని కలిపిస్తున్న విషయం విదితమే కాగా.. ఇప్పుడు ఆ మొత్తాన్ని భారీగా పెంచినట్టు మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు.. టీడీపీ పొలిట్‌బ్యూరో సమావేశం ముగిసిన తర్వాత మీడియాతో మాట్లాడిన అచ్చెన్నాయుడు.. 12 అంశాల అజెండాతో పొలిట్ బ్యూరో జరిగింది.. పహల్గామ్‌లో ఉగ్రదాడిని పొలిట్‌బ్యూరో తీవ్రంగా ఖండించిందని తెలిపారు.. ఇక, టీడీపీ కార్యకర్తలకు కల్పించే బీమా సౌకర్యాన్ని రెండు లక్షల రూపాయల నుంచి ఐదు లక్షల రూపాయలకు పెంచేలా నిర్ణయం తీసుకున్నాం అని వెల్లడించారు. త్వరలో అన్నదాత సుఖీభవ మొదటి విడత చెల్లిస్తాం.. ఇక నుంచి సంక్షేమ పథకాలకు సంబంధించి క్యాలెండర్ విడుదల చేస్తున్నాం.. ఏ నెలలో ఏ పథకం వస్తుంది అనేది క్యాలండర్ లో ఉంటుందని తెలిపారు.

మండల పార్టీ అధ్యక్షులు మూడు పర్యాయాలు అంటే ఆరేళ్ల పాటు పదవిలో కొనసాగినవాళ్లు తప్పుకోవాలని పొలిట్ బ్యూరో లో నిర్ణయం తీసుకున్నాం అన్నారు అచ్చెన్నాయుడు.. మండల పార్టీ అధ్యక్షులు అంతకన్నా పెద్ద పదవిలోకి అయినా వెళ్లాలి.. లేదా వేరే కమిటీలో ఉండాలని సూచించారు.. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని రకాల కమిటీలు మహానాడు లోపు పూర్తి అవుతాయని తెలిపారు మంత్రి అచ్చెన్నాయుడు.. ప్రతిష్టాత్మక పద్మభూషణ్ పురస్కారం అందుకున్న ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణని అభినందిస్తూ తీర్మానం చేసింది తెలుగుదేశంపార్టీ పొలిట్‌బ్యూరో. ఇక, దీపం 2 పథకం ద్వారా ఇచ్చే మూడు గ్యాస్ సిలిండర్లకు ముందుగా లబ్ధిదారులకు డబ్బులు ఇచ్చేయాలని నిర్ణయం తీసుకుంది.. అలాగే జూన్ 12 నుంచి కొత్తగా లక్ష వితంతు పెన్షన్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్టు మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు.

ఇక, టీడీపీ ఏపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. యుద్ధ వాతావరణం వల్ల మహానాడు చెయ్యాలా వద్దా అనే అనుమానం వచ్చింది.. కానీ, ఇప్పుడు పరిస్థితి సద్దుమనగడంతో మహానాడు నిర్వహిస్తున్నాం అన్నారు.. మహానాడులో మొదటి రెండు రోజులు.. జిల్లా, రాష్ట్ర కమిటీ నేతలు ఉంటారు.. మూడో రోజు గ్రామ కమిటీ సభ్యులు కూడా ఉంటారు. మొత్తం 70 వేల మంది ఈ మహానాడుకు హాజరవుతారని వెల్లడించారు.. మహానాడు జరిగే సికే దిన్నే ప్రాంతంలో ఎకమిడేషన్ సౌకర్యం లేదని చాలా మంది చెప్పారు. అయినా కూడా మహానాడు కడపలోనే చేయాలని నిర్ణయం తీసుకున్నాం.. ఈ నెల 27, 28, 29న మహానాడుని కడపలో ఘనంగా నిర్వహించనున్నాం అన్నారు పల్లా శ్రీనివాసరావు.

## సినిమా టికెట్ల ధరల ఖరారుపై ఏపీ సర్కార్ కమిటీ..



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. రాష్ట్రంలో సినిమా టికెట్ల ధరల ఖరారుపై ఓ కమిటీ ఏర్పాటు చేసింది కూటమి ప్రభుత్వం%ౌ% హోంశాఖ ముఖ్య కార్యదర్శి నేతృత్వంలో నలుగురు సభ్యులతో ఈ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో సమాచార శాఖ కార్యదర్శి, ఆర్థిక శాఖ కార్యదర్శి, న్యాయ శాఖ కార్యదర్శి, సినీ నిర్మాత వివేక్ కుచిభట్ల సభ్యులుగా ఉంటారు. సినిమా టికెట్ ధరలు పెంచాలని గతంలో హైకోర్టులో పిటీషన్ దాఖలు అయ్యింది.. ఈ నేపథ్యంలో హైకోర్టు ఆదేశాలతో కమిటీ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వుల జారీ చేశారు హోం శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్..

కాగా, గత వైసీపీ ప్రభుత్వ హయాం నుంచి సినిమా టికెట్ల వ్యవహారంపై రచ్చ జరుగుతూ వచ్చింది.. కొన్ని సినిమాలకు టికెట్ల ధరలు పెంచుకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వడం.. మరికొన్ని సినిమాలకు ఇవ్వకపోవడంపై కూడా చర్చ సాగింది.. ఇక, సినిమా టికెట్ ధరలు పెంచాలని గతంలో హైకోర్టులో పిటిషన్ దాఖలు అయ్యింది.. ఏపీలో సినిమా టికెట్ల ధరల పెంపు విషయంలో అనేక వివాదాలు కూడా చోటు చేసుకున్నాయి.. ప్రస్తుతం కొత్త సినిమా అయితే చాలు భారీగా పెరుగుతున్నాయి సినిమా టికెట్ల ధరలు. ఈ నేపథ్యంలో ఏపీలోని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం.. సినిమా టికెట్ల ధరలను ఖరారు చేయడంపై దృష్టి సారించింది.. అందులో భాగంగా కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.. సినిమా టికెట్ల ధరలు, థియేటర్ల వర్గీకరణ లాంటి తదితర అంశాలను ఈ కమిటీ పరిశీలించి, ప్రభుత్వానికి నివేదిక ఇచ్చే అవకాశం ఉంది.. ఆ తర్వాత ఆ సినియా థియేటర్ల కేటగిరీని పట్టి.. సినిమా టికెట్ల ధరలను ప్రభుత్వం ఖరారు చేసే అవకాశం ఉందంటున్నారు..

## సైనికులకు సంఘీభావంగా తిరంగా ర్యాలీ



మోపిదేవి,14 మే (క్రాంతి న్యూస్ ): ఆపరేషన్ సిందూర్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం దేశానికి గర్వకారణమని ఎంపీపీ రావి దుర్గావాణి అన్నారు. సైనికులకు సంఘీభావంగా మండల పరిషత్, వివిధ ప్రభుత్వశాఖల ఆధ్వర్యంలో భారీ జాతీయ పతాకంతో తిరంగా ర్యాలీని బుధవారం నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం నుంచి జాతీయ రహదారి అక్కడి నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ కొనసాగింది. ప్రధాన కూడలి వద్ద అమరులకు నివాళులర్పించారు. జడ్పీటీసీ సభ్యుడు మెడబలిమి మల్లికార్జునరావు, దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, మండలి వెంకట్రామ్, నడకుదుటి జనార్ధనరావు, రావి నాగేశ్వరరావు, రావి రత్నగిరి, కోట సాయికృష్ణ, కడవకొల్లు సీతారామాంజనేయులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



బంటుమిల్లి,14 మే (క్రాంతి న్యూస్ ):రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. బుధవారం వ్యవసాయ శాఖా కార్యాలయంలో రైతులకు కల్టివేటర్లు, పవర్ స్ప్రేయర్లు, పశువుల దాణాను సబ్సిడీపై ఆయన పంపిణీ చేశారు. సీజన్‌కు ముందుగానే అవసరమైన విత్తనాలను దిగుమతి చేసి, అవసరమైన వారికి అందజేయాలని అధికారులకు ఆయన సూచించారు. రైతులు అధిక ధరలతో బయట కొన్నాక, విత్తనాలు అందిచడం సరికాదన్నారు. బంటుమి ల్లి, కృత్తివెన్ను మండలాలకు సంబంధించి రూ.30,10,530 విలువైన 62 కల్టివేటర్లను, రూ.6,20,670 విలువైన 31 పవర్ స్ప్రేయర్లను అందజేశారు. పాడి రైతులకు 50 సబ్సిడీపై పశువుల దాణా అందజేశారు. టీడీపీ మండల అధ్యక్షుడు కూనపరెడ్డి వీరబాబు, బొర్రా కాశీ, ఒడుగు తులసీరావు, కూనసాని చిన్నా, వ్యవసాయశాఖ ఏడీఏ గౌతమ్, ఏ వో శివరామకృష్ణ, జెన్నీ, పశువైద్యురాలు స్ఫూర్తి పాల్గొన్నారు

# గ్యాస్ సిలిండర్ తీసుకోకపోయినా డబ్బులు..



ఏపీ ,14 మే (క్రాంతి న్యూస్ ):ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళల కోసం ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. దీపం 2 పథకం కింద అర్హత కలిగిన కుటుంబాలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోంది. 2024 అక్టోబర్ 31న దీపావళి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం ప్రారంభించారు. సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా మహిళలపై ఆర్థిక భారాన్ని తగ్గించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం తెచ్చింది.

ఇక ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం కింద తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు నాలుగు నెలలకు ఒకటి చొప్పున ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను అందిస్తోంది. మొదటి సిలిండర్ అక్టోబర్ 31 నుంచి మార్చి 31 వరకు. రెండో సిలిండర్ ఏప్రిల్ 1 నుంచి జులై 31 వరకు.. మూడో ఉచిత గ్యాస్ సిలిండర్ జులై 1 నుంచి నవంబర్ 30 వరకు అందిస్తున్నారు.

లబ్ధిదారులు సాధారణ విధానంలో గ్యాస్ సిలిండర్ బుక్ చేసి, మొదట డబ్బులు చెల్లించాలి. ఆ తర్వాత గ్యాస్ సిలిండర్ డెలివరీ అయిన 48 గంటల్లోగా గ్యాస్ సబ్సిడీ మొత్తాన్ని ఏపీ ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాల్లో జమచేస్తూ వస్తోంది. పట్టణాల్లో 24 గంటల్లో, పల్లెల్లో 48 గంటల్లో గ్యా సిలిండర్ డెలివరీ చేస్తున్నారు. అయితే ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం నగదు చెల్లింపుల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వేరే ఆలోచన చేస్తోంది. ఉచిత గ్యాస్ సిలిండర్ లబ్ధిదారులకు ముందుగానే దీపం పథకం నగదు చెల్లింపులు చేయాలని భావిస్తోంది. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన టీడీపీ పొలిట్ బ్యూరో సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.

ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం లబ్ధిదారుల ఖాతాల్లో సిలిండర్ బుకింగ్ కంటే ముందే నగదు చెల్లించాలని నిర్ణయించినట్లు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఏడాదిలో ఉచితంగా అందించే 3 సిలిండర్ల నగదును ఒకేసారి చెల్లించాలని నిర్ణయించినట్లు చెప్పారు. లబ్ధిదారులు గ్యాస్ సిలిండర్ ఎప్పుడు బుక్ చేసుకున్నా, సిలిండర్ తీసుకోకపోయినా మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల నగదును ఒకేసారి వారి బ్యాంకు ఖాతాలో వేయాలని నిర్ణయించుకున్నట్లు అచ్చెన్నాయుడు వెల్లడించారు.

అలాగే ప్రతి నెలా సంక్షేమం అందించేలా సంక్షేమ క్యాలెండర్ విడుదల చేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. ఇక జూన్ 12వ తేదీ నాటికి ఏపీలో టీడీపీ కూటమి సర్కారు ఏర్పడి ఏడాది పూర్తి కానున్న నేపథ్యంలో జూన్ 12న లక్ష మంది ఒంటరి మహిళలు, వితంతువులకు పింఛన్లు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు అచ్చెన్నాయుడు తెలిపారు. అలాగే జూన్ 12న అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం ప్రారంభించనున్నట్లు ప్రకటించారు.

## జనసేన ఎంపీకి లోక్‌సభలో కీలక పోస్టు..



జనసేన ఎంపీకి లోక్‌సభలో కీలక పోస్టు దక్కింది.. లోకసభ సబార్డినేట్ లేజీస్లేషన్ కమిటీ చైర్మన్‌గా ఎంపికయ్యారు జనసేన పార్టీకి చెందిన మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి.. అయితే, బాలశౌరికి ఈ పోస్టు కొత్త కాదు.. గత ప్రభుత్వంలో నాలుగు సంవత్సరాలు లోకసభ సబార్డినేట్ లేజీస్లేషన్ కమిటీ చైర్మన్‌గా ఆయన పనిచేశారు.. చైర్మన్ తో పాటు 15 సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసింది ప్రభుత్వం.. ఈ కమిటీలో కార్తీ చిదంబరం, మాజీ మంత్రి ఏ.రాజా, బెంగాల్ నుంచి మొహిత్రి మొవ్వా, ఎన్‌కే ప్రేమచంద్, తెలంగాణ నుంచి బీజేపీ తరపున రఘునందన రావు తదితరులు ఉన్నారు..

మరోవైపు.. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో లోకసభలో జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్‌గా కూడా ఉన్నారు ఎంపీ బాలశౌరి. ఇప్పుడు ఆయనకు లోకసభ సబార్డినేట్ లేజీస్లేషన్ కమిటీ చైర్మన్‌గా మరోసారి బాధ్యతలు అప్పగించారు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా.. ఇక, లోకసభ సబార్డినేట్ లేజీస్లేషన్ కమిటీ చైర్మన్‌గా మరోసారి తనకు అవకాశం కల్పించిన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, జనసేన అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు ఎంపీ బాలశౌరి.. ఈ మేరకు ఎక్స్ (ట్విట్టర్)లో ఓ పోస్ట్ పెట్టారు..

## రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి



బుట్టాయగూడెం,14 మే (క్రాంతి న్యూస్ ): ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు వైద్యులు, సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందించాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. బుట్టాయగూడెం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలోని విభాగాలు, దస్త్రాలను ఆయన పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవల తీరును పరిశీలించారు. వైద్యులు తప్పనిసరిగా ఆసుపత్రిలో అందుబాటులో ఉండాలన్నారు.

క్రాంతి KR TV ఇది వాస్తవ పత్రిక...



# దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

## మంత్రి సీతక్క



ములుగు జిల్లా , 14 మే (క్రాంతి న్యూస్ ): జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము, జిల్లా సంక్షేమ అధికారి, మహిళలు, పిల్లలు, దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ – ములుగు ఆధ్వర్యంలో ములుగు జిల్లా పరిషత్ ప్రాంగణంలో జిల్లాలోని అర్హులైన శారీరక దివ్యాంగులకు వివిధ సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమమును నిర్వహించడం జరిగినది. ముందుగా ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి కే.శిరీష స్వాగతోపన్యాసం చేస్తూ జిల్లాలో ఇప్పటివరకు దివ్యా%శీ%గులకు అందించిన వివిధ సహాయ ఉపకరణాల గురించి మంత్రి కి వివరించారు. అనంతరం ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) జిల్లాలోని అర్హులైన శారీరక దివ్యాంగులకు వారి చేతుల మీదుగా వివిధ సహాయ ఉపకరణాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని గోవిందరావుపేట మండలమునకు చెందిన దివ్యాంగుడు శనిగరపు నాగరాజు, వెంకటాపూర్ మండలం కు చెందిన సభావత్ లక్ష్మణ్ కు, బండారుపల్లి గ్రామముకు చెందిన గుండెపు శ్రీనివాస్ కు, ములుగు మండలమునకు చెందిన బొచ్చు శ్రీనివాస్ , అల్లా సురేష్ , పెద్ద బోయిన శ్రీనివాసులకు 9 లక్షల 60 వేల విలువగల 6 రెట్రోఫిట్టేడ్ వాహనములు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మంత్రిసీతక్క మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని సూచించారు. దివ్యాంగత్వం అంటే కేవలం ఒక భాగానికి పరిమితం అని,వాదాన్ని మనస్సు దాకా రానివ్వవద్దని అన్నారు. శారీరకంగా ఉన్న దివ్యాంగతను మనస్సులోకి రానిచ్చి ఆత్మ న్యూనతతో, భవిష్యత్ గురించి ఎలాంటి ప్రణాళికలు లేకుండా దివ్యాంగులు నిరాశా ధోరణిలో ఉండరాదని అన్నారు. ప్రభుత్వం ద్వారా అందిస్తున్న సహాయ ఉపకరణాలను వినియోగించుకొని తాము వెళ్ళే మార్గం లోనే కాదు, తమ జీవిత లక్ష్యాలను సాధించటంలో కూడా ముందుకు దూసుకు వెళ్లాలని సూచించారు. దివ్యాంగుల సంక్షేమం కొరకు ప్రభుత్వము కట్టుబడి ఉందని అన్నారు. దివ్యాంగుల అభివృద్ధి పట్ల ప్రభుత్వం సానుకూలతతో ఉన్నదని అన్నారు. దివ్యాంగులకు విద్యా పరమైన అంశాల్లో 4% రిజర్వేషన్లు మరియు సంక్షేమ పథకాలలో 5% రిజర్వేషన్ కల్పించడం జరుగుతుందని తెలిపారు. మొన్న జరిగినటువంటి డిస్ట్రిబ్యూషన్ క్యాంపులలో దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటర్ ట్రై సైకిల్స్, స్టిక్స్, వినికిడి లోపం ఉన్నవారికి వినికిడి మిషన్లు ఇవ్వడం జరిగిందని, భవిష్యత్తులో మరిన్ని రెట్రో ఫిట్టెడ్ వాహనములు తెప్పించి పంపిణీ చేయగలమని తెలిపినారు. జిల్లాలో ఉన్న దివ్యాంగుల కొరకు అవసరమైన క్యాంపులు నిర్వహించి దివ్యాంగులకు ప్రభుత్వం నుండి రావలసిన వాహనములు మరియు పథకాలను అమలు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమము నందు ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ . బానోత్ రవిచందర్ స్థానిక మండల పరిషత్ అధికారి రామకృష్ణ , జిల్లా సంక్షేమాధికారి కార్యాలయ సిబ్బంది, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, సఖి, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్‌కు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా నుండి నలుగురు ఎగ్జిక్యూటివ్ మెంబర్లగా ఎంపిక



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, 14 మే (క్రాంతి న్యూస్ ): తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కార్యకలాపాలు కొనసాగిస్తున్న హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా నుండి నలుగురు ప్రతినిధులను ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా నియమించినట్టు సంస్థ చైర్మన్ మాధవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు (ఎం. శివకుమార్, జె. నరేష్ కుమార్, ఎం. సతీష్ కుమార్, ఎం. చిత్తారి రాజు) లను సంస్థలో కీలక పదవులకు నియమించడంపై స్పందించిన వారు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ మా మీద నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన చైర్మన్ మాధవ్ కి, మా నియామకానికి కృషి చేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరకొండ సతీష్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మానవ హక్కుల పరిరక్షణ కోసం మా శక్తి మేరకు పనిచేస్తాం. బాధితులకు అండగా నిలిచి, న్యాయం జరిగేలా నిరంతరం కృషి చేస్తాం," అని తెలిపారు.సంస్థ అభివృద్ధికి సద్వ్యవస్థాపకతతో పనిచేస్తాం. హక్కులు భంగమవుతున్న ప్రతిసారి హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తరపున గట్టిగా స్పందిస్తాం. మా నియామకం సామాజిక బాధ్యతను మరింత పెంచినట్లుంది," అని వారు అన్నారు.ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు, స్థానిక ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు నూతనంగా నియమితులైన ఎగ్జిక్యూటివ్ మెంబర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# తొర్రూరు మున్సిపాలిటీ కార్యాలయానికి తాళం

## -పెండింగ్ బిల్లుల నిరసనగా కాంట్రాక్టర్ శంకర్



తొర్రూర్, 14 మే (క్రాంతి న్యూస్ ): మున్సిపాలిటీ కార్యాలయం వద్ద బుధవారం రోజున డెకరేషన్ కాంట్రాక్టర్ జలగం శంకర్ మున్సిపాలిటీ కార్యాలయం గేటుకు తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు గత నాలుగేళ్లుగా ప్రభుత్వ కార్యక్రమాలకు డెకరేషన్, లైటింగ్ వంటి సేవలు అందిస్తూ వచ్చిన శంకర్కు ఇప్పటికీ 16 లక్షల బిల్లులు మున్సిపాలిటీ నుండి లభించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న కార్యాలయం చుట్టూ తిరిగిన తన సమస్యపై స్పందన లేకపోవడాని నిరసిస్తూ తాళం వేసినట్టు తెలిపారు.

# సిఆర్పీఎఫ్ జవాన్ తిక్క సందీప్ కుటుంబాన్ని పరామర్శించి 3లక్షల ఆర్థిక సహాయం

## మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, 14 మే (క్రాంతి న్యూస్ ): మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని ఘట్కేసర్ చెందిన ముద్దు బిడ్డ సిఆర్పిఎఫ్ ఏఆర్ జవాన్ తిక్క సందీప్ సన్నాఫ్ తిక్క అశోక్ ఈ నెల 8వ తేదీన శుక్రవారం రోజు ములుగులోని కర్రే గుట్ట ఛత్తీస్ ఘడ్ బార్డర్ లో నక్సలైట్లు పేల్చిన ల్యాండ్ మైన్ కాల్పుల్లో వీర మరణం పొందారు. మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే మల్లారెడ్డి తిక్క సందీప్ గారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికీ 3లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. కుటుంబ సభ్యులకు అన్నివిధాలా సహాయ సహకారం చేయడానికి ఎల్లపుడు అందుబాటులో ఉంటాను అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి తెలిపారు



# ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి నిర్ణయాన్ని స్వాగతించిన ఎన్‌బీఎంఐ అధ్యక్షులు

## మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా నేషనల్ బంజారా మిషన్ ఇండియా అధ్యక్షుడు రవి రాజ్ రాథోడ్




మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, 14 మే (క్రాంతి న్యూస్ ): నేషనల్ బంజారా మిషన్ ఇండియా (ఎన్‌బీఎంఐ) మెద్చల్–మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు రవి రాజ్ రాథోడ్, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే రక్షణ సిబ్బందికి ఆస్తి పన్ను మినహాయింపును విస్తరించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిర్ణయాన్ని హర్షాతిరేకాలతో స్వాగతించారు. ఒక ప్రముఖ ప్రకటనగా, ఆదివారం రాత్రి "ఎక్స్" (మునుపటి ట్విట్టర్) ద్వారా ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. ఈ మినహాయింపు పదవీ విరమణ పొందిన సైనికులకు లేదా దేశ సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తున్న వారికి మాత్రమే పరిమితమై ఉండేది. రవి రాజ్ రాథోడ్ ఈ నిర్ణయాన్ని "మన జవాన్లు ఇచ్చిన త్యాగాలకు ఆలస్యమైన కాని అన్యాయం చేయని గుర్తింపుగా" పేర్కొన్నారు. "ఈ దశలవారీ నిర్ణయం గ్రామీణ భారతదేశంలోని ప్రతి రక్షణ కుటుంబ గౌరవాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నిలబెట్టే ధైర్యవంతమైన చర్య" అని కొనియాడారు. అదేవిధంగా, గిరిజన మరియు గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన సైనికుల సంక్షేమానికి తోడ్పడే విధానాలను ఎన్‌బీఎంఐ సంపూర్ణ మద్దతు ఇస్తుందని పేర్కొన్నారు. సవరించిన విధాన ప్రకారం, ఒకటి మాత్రమే ఉన్న ఇంటి నంబరుతో, కుటుంబ సభ్యులు నివసించే, ప్రస్తుతంలో విధుల్లో ఉన్న రక్షణ సిబ్బంది లేదా వారి జీవిత భాగస్వామి పేరున ఉన్న ఇంటికి (అక్కడ వారు ఒంటరిగా లేదా సంయుక్తంగా యజమానులైతే సరిపోతుంది) పూర్తిగా ఆస్తి పన్ను మినహాయింపు వర్తించనుంది. "సరిహద్దుల్లో విధులు నిర్వర్తించాలి" అనే నిబంధనను తొలగించడం ద్వారా మినహాయింపు మరింత సమగ్రతను సంతరించుకుంది.ఈ నిర్ణయం ప్రభుత్వానికి సైనికుల పట్ల ఉన్న కట్టుబాటును తెలియజేస్తుంది. వెనుక నుంచి మా జవాన్లను మద్దతు ఇచ్చే కుటుంబాలకు సగౌరవం లభిస్తుంది," అని రాథోడ్ తెలిపారు. ఇతర రాష్ట్రాలూ ఈ తరహా సంస్కరణలను స్వీకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.రవి రాజ్ రాథోడ్ చివరగా చెప్పారు: "ఈ ప్రగతిశీల విధానం గ్రామాలలో నివసించే వేలాది రక్షణ కుటుంబాలకు పెద్ద ఊరటను అందించనుంది. జవాన్లు మరియు వారి కుటుంబాల పట్ల మద్దతుగా నిలిచినందుకు ఎన్‌బీఎంఐ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, ముఖ్యంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# విధులకు గైర్హాజరైతే కఠిన చర్యలు

## తీరు మారకుంటే చర్యలు తప్పవు

## జీఎం శాలెం రాజు



భద్రాద్రి కొత్తగూడెం , 14 మే (క్రాంతి న్యూస్ ): సింగరేణి కన్న తల్లి లాంటిది అని, కావాలని ఉద్యోగాలకి కొంత మంది రావటం లేదు అని,నిజంగా ఇబ్బంది ఉంటే ఓకే..కానీ కావాలని చేస్తే మాత్రం ఉపేక్షించేది లేదు అని కొత్తగూడెం ఏరియా జి ఎం షాలేం రాజు అన్నారు. కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ నందు గల ఆర్.సి.ఓ.ఎ క్లబ్ నందు బుధవారం ఉదయం 10.00 గంటల నుండి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఆదేశానుసారం 2025 సంవత్సరంలో జనవరి నుండి ఏప్రిల్ వరకు 60 మాస్టర్లు, అంతకన్నా తక్కువ మాస్టర్లు చేసిన ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులతో గైర్హాజరు హాజరవుతున్న ఉద్యోగులకు విధులకు హాజరవ్వాలని కౌన్సిలింగ్ ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ విధులకు గైర్హాజరు అవుతూ ఈ సంవత్సరం 2025 లో జనవరి నుండి ఏప్రిల్ వరకు 60 మాస్టర్లు, అంతకన్నా తక్కువ మాస్టర్లు చేసిన ఉద్యోగులను వారి కుటుంబ సభ్యుల సమక్షంలో గైర్హాజరు కాకుండా విధులకు హాజరయ్యేలా వారిని ప్రోత్సహించడానికి ఈ కౌన్సిలింగ్ కు పిలవడం జరిగిందని అన్నారు. ఈ కౌన్సిలింగ్ కు 295 ఉద్యోగులను కౌన్సెలింగ్ కు పిలవడం జరిగిందని, వారిలో కౌన్సిలింగ్ కు 140 మంది ఉద్యోగులు హాజరైనారని, హాజరైన ప్రతి ఉద్యోగి గైర్హాజరు అవుటకు గల కారణాలను జిఎం ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు అలాగే మెడికల్ కారణంగా విధులకు హాజరుకాని ఉద్యోగులను సంబంధిత అధికారులతో వారి ఆరోగ్య స్థితిగతులను మెడికల్ డిపార్ట్మెంట్ వారితో రివ్యూ చేయించాలని సూచించారు. ఈ కౌన్సిలింగ్ కు సంబంధిత అధికారులు, మెడికల్ సూపర్డెంట్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, గైర్హాజరుకు కారణాలు అడిగి తెలుసుకొని, గైర్హాజరు వలన వారికి, వారి కుటుంబాలకు, మరియు సంస్థకు కలిగే నష్టాలను వివరించి రోజువారీగా విధులకు హాజరవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె.గట్టయ్య, ఐఎన్ టి యూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎస్ ఓ టు జిఎం జీవి కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్) బి శివ కేశవరావు, ఏజెంట్ పద్మావతి ఖని బి.రవీందర్, మేనేజర్ పద్మావతి ఖని ఎం.వి.ఎన్ శ్యాం ప్రసాద్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డివైపిఎం హరీష్ గోవర్ధన్, సీనియర్ పిఓలు మజ్జి.మురళి, కే.దేవదాస్, డి. విజయ సందీప్, జి.సంఘమిత్ర, షకీల్, కావ్య, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



# వడదెబ్బతో మృతి చెందిన కార్మిక కుటుంబాన్ని ఆదుకోవాలి


## సిఐటియు డిమాండ్




హాసన్ పర్తి, 14 మే (క్రాంతి న్యూస్ ): సీతా నాగారం గ్రామంలో పంప్ ఆపరేటర్ గా పనిచేస్తున్న దావ రాజేందర్ వడదెబ్బతో మరణించిన ఆ కుటుంబాన్నికి ఎక్సిగేషియా 20 లక్షలు ఇచ్చి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని సిఐటియు మండల కార్యదర్శి పుల్ల అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీతా నాగారం గ్రామానికి వెళ్లి మృతిని కుటుంబాన్ని పరామర్శించి ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ..... ఎండలు చాలా తీవ్రత ఎక్కువ ఉన్న నేపథ్యంలో ఒక్క పూట పని చేయించాలని రాష్ట్ర ప్రభుత్వం నుండి సర్కులర్ వచ్చిన వాటిని అమలు చేయకుండా జిల్లా అధికారులు ఎండలో పనిచేయడం ఫలితంగా వడదెబ్బతో మరణించారని వారి కుటుంబానికి ప్రభుత్వం 25 లక్షల ఎక్స్రేషియా ప్రకటించి వారిని ఆదుకోవాలని వారి కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు మరణిస్తే దాన సంస్కరణలకు తక్షణమే పదివేల రూపాయలు ఇవ్వాలని సర్కులర్ ఉన్న రాజేందర్ కి నయా పైసా ఇవ్వకపోవడం శోచనీయమని ఆయన అన్నారు.ఎండ తీవ్రత ఉన్న నేపథ్యంలో కనీస సౌకర్యాలైన టోపీ మజ్జిగ లాంటివి కల్పించకపోవడం వల్లనే రాజేందర్ మరణించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఒక్కపూట పని ఉదయం ఐదు నుండి 10:30 గంటల వరకు మాత్రమే పని చేయించాలని గ్రామపంచాయతీ కార్మికులకు టోపీ మజ్జిగ లాంటివి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు లేనియెడల సంఘం ఆధ్వర్యంలో కార్మికులను ఐక్యం చేసి పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు

# ఆస్తమా ఉంటే వీటిని తీసుకోవడం తగ్గించండి..

హెల్త్ ,14 మే (క్రాంతి న్యూస్ ):రోజు ఉదయం, సాయంత్రం కాఫీ, టీ తాగే అలవాటు అనేక మందిలో కనిపిస్తుంది. ఈ డ్రింక్ లలో కెఫిన్ స్థాయి అధికంగా ఉంటుంది.. ఇది నాడీ వ్యవస్థను ఉత్తేజపరిచే గుణం కలిగి ఉంటుంది. దీంతో హృదయ స్పందన వేగంగా మారవచ్చు. శ్వాసకోశ సమస్యలు ఉన్నవారికి ఈ కెఫిన్ డ్రింక్ లు సమస్యను మరింత తీవ్రతరం చేయవచ్చు. అందుకే ఇలాంటి డ్రింక్ ల వినియోగాన్ని తగ్గించడం అవసరం.



వంటకు వెంటనే వాడే తాజా పదార్థాలు ఆరోగ్యానికి మంచివి. కానీ ఫ్రిడ్జ్‌లో నిల్వ ఉంచిన పచ్చళ్లు, బాగా చల్లగా ఉన్న ఆహారం కొన్ని సందర్భాల్లో శరీరానికి హానికరంగా మారుతుంది. ఇవి ఎలర్జీ ప్రభావాన్ని పెంచేలా ఉంటాయి. శ్వాసనాళాలు బిగుసుకుపోవడానికి కారణం కావచ్చు.

చల్లగా ఉండే డ్రింక్ లు తాగడం వల్ల గొంతు చల్లబడుతుంది. ఇది కొందరికి ఓ రిలీఫ్ లా అనిపించినా.. ఆస్తమా ఉన్నవారికి ఇది ప్రమాదమే. గొంతులో వాపు ఏర్పడి శ్వాస తీసే మార్గాలు తడబాటుకు గురవుతాయి. సమస్య తీవ్రమవుతుంది.

పిజ్జా, బర్గర్ వంటి ఫుడ్ పదార్థాలు ఎక్కువగా ప్రాసెసింగ్ చేసినవి. ఇవి ఎక్కువకాలం నిల్వ ఉండేందుకు కెమికల్స్ వాడతారు. అలాంటి పదార్థాలు శరీరంలోని రోగ నిరోధక వ్యవస్థను బలహీనపరచడమే కాకుండా.. శ్వాస సమస్యను మరింత కష్టతరం చేస్తాయి.

నూడిల్స్, ఫ్రైడ్ రైస్, మంచూరియా వంటివి ఎక్కువగా సగం ఉడకబెట్టిన నూనెలో వేయించబడతాయి. వీటిలో సోడియం, ఎమ్.ఎస్.జి. (మోనోసోడియం గ్లుటామేట్) వంటి పదార్థాలు అధికంగా ఉండటం వల్ల శ్వాసకోశ వ్యవస్థపై ఒత్తిడి పెరుగుతుంది. ఆస్తమా ఉన్నవారు వీటిని పూర్తిగా మానేయటం మంచిది.

చల్లదనంతో పాటు అధిక తీపి కలిగిన ఐస్ క్రీమ్‌లు గొంతులో సమస్యలు కలిగించవచ్చు. శరీర ఉష్ణోగ్రత తగ్గడం వలన శ్వాస మార్గాల్లో ఇబ్బందులు వస్తాయి. దాంతో పాటు గొంతులో శ్లేష్మం పెరిగి సమస్య తీవ్రమవుతుంది.

ఆల్కహాల్ శరీరాన్ని బలహీనపరుస్తుంది. రోగనిరోధక శక్తి తగ్గిపోతుంది. ఇదే విధంగా పొగతాగడం వలన శ్వాస నాళాలు నేరుగా హానికర పదార్థాల ప్రభావానికి లోనవుతాయి. ఇవి రెండూ ఆస్తమా బాధితులు పూర్తిగా దూరంగా ఉంచాల్సినవి.

కొంతమంది చక్కెరకు బదులుగా ఆర్టిఫిషియల్ స్వీట్‌నర్లు వాడుతారు. ఇవి తీపిగా ఉన్నా.. శరీరంలో హార్మోన్లపై ప్రభావం చూపుతాయి. దాంతో శ్వాస సంబంధిత మార్గాల్లో ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంటుంది. ఆస్తమా ఉన్నవారు ఇవి తీసుకోవడం మానేస్తే ఆరోగ్యానికి మంచిది.

ఆస్తమా ఉన్నవారు ఆరోగ్యాన్ని రక్షించుకోవాలంటే ప్రతిరోజూ తినే ఆహారం విషయంలో అప్రమత్తంగా ఉండాలి. చల్లగా ఉన్నవి, ప్రాసెసింగ్ చేసినవి, కెఫిన్ ఎక్కువగా ఉండే డ్రింక్ లు, ఆల్కహాల్ వంటి వాటి వినియోగం తగ్గించడం అవసరం. వీటిని నివారించడం ద్వారా శ్వాస సమస్య తీవ్రతను

# లెమన్ వాటర్ తాగితే యూరిక్ యాసిడ్ ఏమవుతుంది?



హెల్త్ ,14 మే (క్రాంతి న్యూస్ ): ఉదయాన్నే ఉప్పుతో ఒక గ్లాసు గోరువెచ్చని నిమ్మరసం తాగితే పలు ఆరోగ్య ప్రయోజనాలు వనగూరుతాయి. నిమ్మ, సముద్రపు ఉప్పు యొక్క ఆల్కలైజింగ్ ప్రభావాలు శరీరం యొక్క సున్నితమైన పిహెచ్‌ని సమతుల్యం చేయడంలో సహాయపడతాయి. నిమ్మకాయ కీళ్లలోని యూరిక్ యాసిడ్‌ను కరిగించడంలో, మంటను తగ్గించడంలో సహాయపడుతుంది.సాల్ట్ లెమన్ వాటర్ తాగటం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయి.విటమిన్ సి శరీర రోగనిరోధకతను పెంచడంలో సహాయపడుతుంది, ఒక నిమ్మకాయ రోజువారీ విటమిన్ సిలో 139% కలిగి ఉంటుంది.ఉప్పు కలిపిన నిమ్మరసం తాగితే చర్మాన్ని కాంతివంతంగా చేస్తుంది.సాల్ట్ లెమన్ వాటర్ తాగితే శరీర కణాల నుండి వ్యర్థాలను తొలగించడంలో సహాయపడుతుంది.నిమ్మకాయలో ఉప్పు వేసి తాగటం వల్ల అవి మీ దంతాలకు మేలు చేస్తుంది.మామూలు నీటి కంటే లెమన్ సాల్ట్ వాటర్ మిమ్మల్ని ఎక్కువగా హైడ్రేట్ చేస్తుంది.నోరు, గొంతులోని చెడు బ్యాక్టీరియాను చంపి శ్వాసను తాజాగా చేయడంలో సహాయపడుతుంది.సాల్ట్ లెమన్ వాటర్ రాత్రివేళ తాగితే మంచి నిద్ర పడుతుంది.

# నరాల వీక్‌నెస్ ఎందుకు వస్తుంది..?

హెల్త్ ,14 మే (క్రాంతి న్యూస్ ): నరాల వీక్‌నెస్.. దీన్నే న్యూరోపతి అని కూడా అంటారు. లేదా ఫెరిఫెరల్ న్యూరోపతి అని కూడా పిలుస్తారు. మెదడుకు అనుసంధానం అయి ఉన్న లేదా వెన్నెముక వద్ద ఉన్న నాడులు దెబ్బ తింటే ఈ సమస్య వస్తుంది. దీంతో అనేక విధాలుగా మన శరీరంపై ప్రభావం పడుతుంది. నరాల వీక్‌నెస్ వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారిలో ఈ సమస్య వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. దీర్ఘకాలంలో షుగర్ కంట్రోల్‌లో ఉండకపోతే నరాలు డ్యామేజ్ అవుతాయి. దీంతో నరాల వీక్‌నెస్ వస్తుంది. అలాగే ఆటో ఇమ్యూన్ వ్యాధులు ఉన్నవారికి కూడా నరాల వీక్‌నెస్ వచ్చే అవకాశాలు ఉంటాయి. పలు రకాల దీర్ఘకాల ఇన్‌ఫెక్షన్లు ఉన్నవారికి, జన్యు పరమైన వ్యాధులు వచ్చిన వారికి, ట్యూమర్లు పెరుగుతున్నవారికి, బోన్ మారో వ్యాధులు ఉన్నప్పుడు, కిడ్నీ, లివర్, థైరాయిడ్ వ్యాధులు ఉన్నవారిలోనూ నరాల వీక్‌నెస్ సంభవిస్తుంది.



కారణాలు ఇవే..

మద్యం అధికంగా సేవించే వారు పోషకాహార లోపం బారిన పడతారు. దీంతోనూ నరాల వీక్‌నెస్ వస్తుంది. అలాగే విషాహారం బారిన పడినా, విషం తీసుకున్నా, దీర్ఘకాలంగా మందులను వాడేవారిలో, పై నుంచి కింద పడడం, యాక్సిడెంట్లు అవడం వంటి సందర్భాల్లోనూ విటమిన్ల లోపం ఏర్పడిన వారిలో నరాల వీక్‌నెస్ వస్తుంది. అయితే కారణాలు అధికంగా ఉంటాయి కనుక సరిగ్గా దేని వల్ల ఈ వ్యాధి వచ్చింది అన్న విషయం నిర్ధారించడం కష్టంగా మారుతుంది. నరాల వీక్‌నెస్ వచ్చిన వారిలో కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. ఈ లక్షణాలను బట్టి ఈ వ్యాధి ఉందని ముందుగానే గుర్తించి చికిత్స తీసుకోవచ్చు. దీంతో వ్యాధి మరింత తీవ్రతరం కాకుండా ఉంటుంది. నరాల వీక్‌నెస్ ఉంటే చేతుల్లో, పాదాల్లో సూదులతో గుచ్చినట్లు ఉంటుంది. ఆయా భాగాల్లో వణుకు కూడా వస్తుంది. నొప్పులు అధికంగా ఉంటాయి. శరీరంలో ఏ భాగంలో టచ్ చేసినా నొప్పిగా అనిపిస్తుంది.

లక్షణాలు ఇలా ఉంటాయి..


నరాల వీక్‌నెస్ ఉంటే కండరాలు బలహీనంగా మారి నొప్పులు ఉంటాయి. నడుస్తున్నప్పుడు లేదా పరిగెత్తుతున్నప్పుడు బ్యాలెన్స్ తప్పినట్లు అనిపిస్తుంది. కొందరు పట్టు తప్పి పడిపోతారు కూడా. నడవడం కూడా కొందరికి కష్టంగా ఉంటుంది. వేడిని తట్టుకోలేకపోతుంటారు. చెమటలు విపరీతంగా వస్తుంటాయి. బీపీ అసాధారణ రీతిలో మారుతుంది. వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం, మలబద్దకం ఉంటాయి. మూత్ర విసర్జన చేయడం కష్టంగా మారుతుంది. శృంగారంపై ఆసక్తి ఉండదు. కొందరికి కంటి చూపు మసకగా మారుతుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత తగ్గుతాయి. తలనొప్పిగా ఉంటుంది. నరాల వీక్‌నెస్ ఉన్నవారు డాక్టర్ ఇచ్చే మందులతోపాటు ఆహారం విషయంలోనూ పలు మార్పులు చేసుకోవాలి. అన్ని పోషకాలు కలిగే ఉండే ఆహారాలను తినాలి. బి విటమిన్లు అధికంగా ఉండే ఆహారాలను తింటే నరాల వీక్‌నెస్ తగ్గుతుంది. ఈ జాగ్రత్తలను పాటించాలి..

నరాల వీక్‌నెస్ ఉన్నవారు రోజూ తేలికపాటి వ్యాయామాలను చేయాలి. వేడి నీటితోనే స్నానం చేయాలి. శరీరానికి నువ్వుల నూనెతో మర్దనా చేసి స్నానం చేస్తుండాలి. పొగ తాగేవారు, మద్యం సేవించేవారు ఆ అలవాట్లను మానుకోవాలి. రోజూ తగినన్ని గంటలపాటు నిద్రించాలి. వేళకు భోజనం చేయాలి. తాజా పండ్లు, కూరగాయలతోపాటు సీజనల్ పండ్లను అధికంగా తినాలి. తృణ ధాన్యాలను, ప్రోటీన్లను అధికంగా తీసుకోవాలి. బీపీ, షుగర్ ఉన్నవారు వాటిని నియంత్రణలో ఉంచుకోవాలి. మాంసం, చేపలు, కోడిగుడ్లు, పాలు, పాల ఉత్పత్తులు, ఆకుపచ్చని కూరగాయలు, ఆకుకూరలు, నట్స్, విత్తనాలను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇలా డైట్‌ను పాటిస్తూ డాక్టర్లు ఇచ్చిన మందులను వేసుకుంటూ తగిన పోషకాహారం తీసుకుంటే కచ్చితంగా నరాల వీక్‌నెస్ నుంచి బయట పడవచ్చు.

# ఈ చెక్క ఎన్నో అనారోగ్యాలను పారదోలుతుంది

హెల్త్ ,14 మే (క్రాంతి న్యూస్ ): దాల్చిన చెక్క వంటింటి దినుసుల్లో దీని పాత్ర కీలకం. కూరల్లో దీనిని బాగా ఉపయోగిస్తారు. దాల్చిన చెక్క గ్యాస్, మలబద్ధకం, అజీర్ణం అడ్డుకుని మేలు చేస్తుంది.దాల్చిన చెక్క కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది, ఫలితంగా గుండెపోటు నివారించబడుతుంది.ఆస్తమా లేదా శ్వాసకోశ వ్యాధులకు కూడా దాల్చినచెక్క మేలు చేస్తుంది.దాల్చిన చెక్కను తింటుంటే కేశాలు పొడవుగానూ, మందంగానూ పెరుగుతాయి.దాల్చిన చెక్క ఆర్థరైటిస్ రోగులకు ఉపయోగకరంగా ఉంటుంది.పీరియడ్స్ పెయిన్ సమస్యను దూరం చేసుకోవడానికి ఇది ఎంతగానో మేలు చేస్తుంది.దాల్చిన చెక్కను క్రమం తప్పకుండా ఉపయోగించడం వల్ల చర్మ సంబంధిత వ్యాధుల నివారణలో మేలు జరుగుతుంది.





# క్రీడలు



epaper.krtvnews.com

## రిటైర్మెంట్ వార్తలపై మండిపడ్డ మహ్మద్ షమీ..!

స్పోర్ట్స్ న్యూస్ ,14 మే (క్రాంతి న్యూస్ ): వచ్చే భవిష్యత్తు గురించి ఒక్కసారైనా మంచిగా



చెప్పాలి. ఈ రోజు ఇది చాలా చెత్త కథనం. ఏమనుకోకండి సారీ' అంటూ స్పందించాడు. ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నది. పలువురు షమీకి మద్దతు తెలిపారు. ఫేక్ న్యూస్ రాసే వారికి సరైన రీతిలోనే సమాధానం ఇచ్చావంటూ అభినందించారు.

ఇదిలా ఉండగా.. షమీ ప్రస్తుతం ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున ఆడుతున్నాడు. ఐపీఎల్ జూన్ 3న ముగియనున్నది. ఆ తర్వాత

నెలలో భారత జట్టు ఇంగ్లాండ్‌లో పర్యటించనున్నది. ఈ పర్యటనలో భారత జట్టు ఐదు మ్యాచుల టెస్ట్ సిరీస్ ఆడనున్నది. ఈ కీలక పర్యటన ముందు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇద్దరూ రిటైర్మెంట్ ప్రకటించి అందరినీ షాక్‌కు గురి చేశారు. వీరిద్దరి తర్వాత ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ సైతం రిటైర్మెంట్ ప్రకటించబోతున్నట్లుగా పలు వెబ్‌సైట్స్ వార్త కథనాలను ప్రచురించాయి. ఆ వార్తలపై మహ్మద్ షమీ తీవ్రంగా స్పందించాడు. తమ భవిష్యత్‌ను నాశనం చేస్తున్నారంటూ మండిపడ్డాడు.

అయితే, రోహిత్, విరాట్ కోహ్లీ బాటలోనే ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ సైతం టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించబోతున్నట్లుగా ఓ వెబ్‌సైట్ కథనం ప్రచురించింది. దీనిపై సోషల్ మీడియా వేదికగా మహ్మద్ షమీ స్పందించాడు. తప్పుడు వార్తలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూనే స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చాడు. వెబ్‌సైట్ ప్రచురించిన వార్తకు సంబంధించిన స్క్రీన్‌షాట్‌ను షేర్ చేస్తూ.. 'చాలా బాగుంది మహరాజ్. మీరు మీ ఉద్యోగానికి పలికేందుకు రోజులు లెక్కబెట్టుకోండి. తర్వాత నా రిటైర్మెంట్ గురించి మాట్లాడుకోవచ్చు. మీ లాంటి వ్యక్తులు మా భవిష్యత్తును నాశనం చేస్తున్నారు. ఆటగాళ్ల

భారత జట్టు ఇంగ్లాండ్‌లో ఐదు టెస్టుల సిరీస్ ఆడుతుంది. ఈ సిరీస్ కోసం బీసీసీఐ త్వరలోనే జట్టును ప్రకటించబోతున్నది. అలాగే, టెస్ట్ జట్టుకు కెప్టెన్‌ను ప్రకటించనున్నది. శుభ్‌మాన్ గిల్, జస్ప్రీత్ బుమ్రా పేర్లు వినిపిస్తున్నాయి. ఈ పర్యటనకు సీనియర్ బౌలర్ అయిన మహమ్మద్ షమీని ఎంపిక చేస్తారా? లేదా? చూడాల్సిందే. 34 ఏళ్ల మహమ్మద్ షమీ 64 టెస్ట్ మ్యాచ్‌ల్లో 122 ఇన్నింగ్స్‌లలో 229 వికెట్లు పడగొట్టాడు.

ఈ ఫార్మాట్‌లో షమీ ఆరు సార్లు ఐదు వికెట్లు పడగొట్టాడు. 2013లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన షమీ.. భారతదేశం తరపున 108 వన్డేల్లో 206 వికెట్లు, 25 టీ20 మ్యాచ్‌లలో 27 వికెట్లు పడగొట్టాడు. అయితే, షమీ ఇటీవల ఫిట్‌నెస్ సమస్యలతో ఇబ్బందిపడుతున్నాడు. గాయం కారణంగా వన్డే ప్రపంచకప్ తర్వాత చాలా రోజుల తర్వాత క్రికెట్‌కు దూరమయ్యాడు. ఈ ఏడాది జరిగిన చాంపియన్స్ ట్రోఫీకి ముందు మళ్లీ జాతీయ జట్టులో చేరాడు. ఐపీఎల్‌లో ప్రస్తుతం ఎస్ఆర్‌హెచ్ తరపున ఆడుతున్నాడు. ఫామ్ లేమితో ఇబ్బందిపడుతున్నాడు. షమీ ఫామ్‌లోకి రావాలని అభిమానులు కోరుకుంటున్నారు.

## చరిత్ర సృష్టించిన రవీంద్ర జడేజా..

స్పోర్ట్స్ న్యూస్ ,14 మే (క్రాంతి న్యూస్ ):టీమిండియా ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా చరిత్ర సృష్టించాడు. ఐసీసీ టెస్ట్ ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో అత్యధిక కాలం టాప్ ర్యాంక్‌లో కొనసాగిన ఆటగాడిగా అవతరించాడు. మే 14 న విడుదల చేసిన ర్యాంకింగ్స్‌ల జడేజా టాప్ ప్లేస్‌ను నిలబెట్టుకున్నాడు. ప్రస్తుతం జడేజా ఖాతాలో 400 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి



2022, మార్చి 9న విండీస్ ఆటగాడు జేసన్ హెల్డర్‌ను గద్దె దించి అగ్రపీఠాన్ని అధిరోహించిన జడ్డూ.. 1152 రోజుల పాటు (38 నెలలకు పైగా) టాప్ ర్యాంక్డ్ టెస్ట్ ఆల్‌రౌండర్‌గా కొనసాగుతున్నాడు .36 ఏళ్ల జడ్డూ 2022 మార్చి నుంచి 23 టెస్ట్‌లు ఆడి 36.71 సగటున 1175 పరుగులు చేశాడు. ఇందులో మూడు సెంచరీలు, ఐదు అర్ధ సెంచరీలు ఉన్నాయి. బౌలింగ్‌లో జడ్డూ 22.34 సగటున 91 వికెట్లు పడగొట్టాడు. ఇందులో ఆరు 5 వికెట్ల ప్రదర్శనలు, రెండు 10 వికెట్ల ప్రదర్శనలు ఉన్నాయి. తాజా ర్యాంకింగ్స్‌లో జడేజా, తర్వాతి స్థానాల్లో మెహిది హసన్ మిరాజ్ (బంగ్లాదేశ్), మార్కో జన్సెన్ (సౌతాఫ్రికా), పాట్ కమిన్స్ (ఆస్ట్రేలియా), షకీబ్ అల్ హసన్ (బంగ్లాదేశ్) ఉన్నారు.

## ఈ నెల 17 నుంచి ఐపీఎల్.. బీసీసీఐకి కీలక రిక్వెస్ట్ చేసిన గవాస్కర్..

స్పోర్ట్స్ న్యూస్ ,14 మే (క్రాంతి న్యూస్ ):ఇండియన్ ప్రీమియర్ లీగ్-2025 మళ్లీ



మొదలు కానున్నది. పాకిస్తాన్-భారత్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో బీసీసీఐ ఐపీఎల్‌ను నిరవధికంగా వాయిదా వేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం పరిస్థితులు చక్కబడడంతో ఐపీఎల్ మిగతా మ్యాచులను నిర్వహించాలని నిర్ణయించింది. ఈ నెల 17 నుంచి మిగతా మ్యాచులు జరుగనున్నాయి. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు - కోల్‌కతా నైట్‌రైడర్స్ మ్యాచ్‌తో ఐపీఎల్ పునః ప్రారంభం కానున్నది. ఈ క్రమంలో ఐపీఎల్‌ని సాధారణంగానే నిర్వహించాలని బీసీసీఐకి టీమిండియా దిగ్గజ బ్యాట్స్‌మెన్ సునీల్ గవాస్కర్ విజ్ఞప్తి చేశారు.

ఇటీవల చాలామంది తమ ప్రియమైన వారిని కోల్పోయారని.. మ్యాచుల సమయంలో స్టేడియంలో మ్యూజిక్, డీజేని ప్లే చేయొద్దని రిక్వెస్ట్ చేశారు. మెగా ఈవెంట్‌లో ఇప్పటి వరకు దాదాపు 60 మ్యాచులు ఆడామని.. ఇంకా 15-16 మ్యాచులు మిగిలి ఉన్నాయనుకుంటున్నానన్నారు. పెహల్గాం ఘటనతో పాటు సరిహద్దుల్లో పాకిస్తాన్ సైన్యం జరిపిన కాల్పుల్లో పలువురు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మ్యాచ్ సమయంలో మ్యూజిక్, డీజేనీ ఉపయోగించకూడదని ఆశిస్తున్నానన్నారు. తమ ప్రియమైన వారిని కోల్పోయిన కుటుంబాల భావాలను గౌరవించడం అవసరమని గవాస్కర్ పేర్కొన్నారు. మ్యాచ్ సమయంలో చీర్‌లీడర్స్ ఉండకూడదన్నారు. తమవారిని కోల్పోయిన కుటుంబాల భావాలను మనం గౌరవించగలిగేలా క్రికెట్ మాత్రమే ఆడాలన్నారు.

భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఐపీఎల్‌ను బీసీసీఐ వారం రోజుల పాటు వాయిదా వేసింది. అంతకు ముందురోజు ధర్మశాలలో పంజాబ్ కింగ్స్-ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరిగిన మ్యాచ్ సైతం రద్దయిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు ఐపీఎల్‌లో 57 మ్యాచులు జరిగాయి. ఫైనల్‌తో సహా 17 మ్యాచుల కోసం బీసీసీఐ సవరించిన షెడ్యూల్‌ని ప్రకటించింది. రద్దయిన పంజాబ్-ఢిల్లీ మ్యాచ్ మళ్లీ నిర్వహించనున్నారు. రెండుజట్ల మధ్య మ్యాచ్ మే 24న జైపూర్‌లో జరుగనున్నది. వాస్తవానికి మొదట ప్రకటించిన షెడ్యూల్ మే 25న జరగాల్సి ఉండగా.. ప్రస్తుతం సవరించిన షెడ్యూల్ మేరకు మే 3న జరుగనున్నది.

## తండ్రి కాబోతున్న చెస్ దిగ్గజం..!

స్పోర్ట్స్ న్యూస్ ,14 మే (క్రాంతి న్యూస్ ):చెస్ దిగ్గజం మాగ్నస్ కార్ల్‌సన్ తండ్రి కాబోతున్నాడు. కార్ల్‌సన్ భార్య ఎల్లా విక్టోరియా మలోనే త్వరలోనే మొదటి బిడ్డకు జన్మనివ్వనుంది. ఈ విషయాన్ని కార్ల్‌సన్ బుధవారం అభిమానులతో పంచుకున్నాడు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అతడు బేబీ బంప్‌తో ఉన్న తన భార్య ఫొటోలను పోస్ట్ చేశాడు.




'గర్భవతి అయిన నా అందమైన భార్య' అంటూ ఆ ఫొటోలకు క్యాప్షన్ రాశాడు కార్ల్‌సన్. ఈ పోస్ట్ చూసిన చెస్ క్రీడాకారులు, అభిమానులు కార్ల్‌సన్ దంపతులకు శుభాకాంక్షలు చెబుతున్నారు. పుట్టబోయే బిడ్డ గురించి ఎన్నో కలలు కంటున్నామని కార్ల్‌సన్ భార్య ఎల్లా చెబుతోంది.

'మా ఆయన చెస్ షెడ్యూల్‌తో బిజీగా ఉంటాడు. మేము ఇటు పిల్లలను, అటు వృత్తిని ఎలా సమన్వయం చేసుకుంటామో నాకు తెలియడం లేదు. అయితే.. సంతానం కలగాలని మేమిద్దరం కోరుకుంటున్నాం. కార్ల్‌సన్ చదరంగం ఆటతో తీరిక లేకుండా ఉండవచ్చు. కానీ, అతడు గొప్ప తండ్రి అవుతాడనే నమ్మకం నాకుంది' అని ఎల్లా వెల్లడించింది. కొన్నాళ్లుగా ప్రేమించుకున్న కార్ల్‌సన్, ఎల్లా ఈ ఏడాది జనవరి 4వ తేదీన పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే.

### 17 టైటిళ్లు

ప్రస్తుతం కార్ల్‌సన్ ఆన్‌లైన్ చెస్ పోటీలకు సిద్ధమవుతున్నాడు. మే 18 నుంచి 23 వరకూ జరుగబోయే చెస్.కామ్ క్లాసిక్ లో అతడు బరిలోకి దిగున్నాడు. ఆ తర్వాత స్వదేశం తరపున కీలకమైన టోర్నీలో ఆడనున్నాడు కార్ల్‌సన్. మే 26 నుంచి జూన్ 6 వరకూ నార్వే చెస్ టోర్నమెంట్ లో పాల్గొననున్నాడు. సమకాలీన ఆటగాళ్లలో లెజెండ్ అనిపించుకుంటున్న కార్ల్‌సన్ ఇప్పటివరకూ పలు ఫార్మాట్లలో 17 వరల్డ్ ఛాంపియన్‌షిప్ టైటిళ్లు సాధించాడు.



# అలాంటి దేశాల కోసం డబ్బు ఖర్చు చేయెద్దు: నిఖిల్

భారత్ – పాక్ ఉద్రిక్తతల వేళ తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్ వ్యవహరించిన తీరుపై టాలీవుడ్ నటుడు నిఖిల్ అసహనం వ్యక్తంచేశారు. భారత్‌కు వ్యతిరేకంగా వ్యవహరించే దేశాల కోసం డబ్బు ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదన్నారు. విహారయాత్రల కోసం ఆయా దేశాలకు వెళ్లాల్సిన అవసరం లేదని తెలిపారు. 'మంచి లేదా చెడు పాక్‌తో మేము సత్సంబంధాలు కొనసాగిస్తాం' అంటూ ఎర్డోగాన్ చేసిన వ్యాఖ్యలపై ఒక నెటిజన్ సోషల్‌మీడియాలో పోస్ట్ పెట్టాడు. దీనిని నిఖిల్ తాజాగా ఎక్స్ వేదికగా షేర్ చేశారు.

"ఇంకా ఎవరైనా తుర్కియే వెళ్లాలనుకుంటున్నారా? దయచేసి ఒక్కసారి ఈ పోస్ట్ చూడండి. భారతీయులు ప్రతి ఏడాది తుర్కియేలో పెద్దమొత్తంలో ఖర్చు పెడుతుంటారు. మన దేశానికి వ్యతిరేకంగా వ్యవహరించే వారి కోసం మీ డబ్బు ఖర్చుపెట్టడం దయచేసి మానండి" అని నిఖిల్ పేర్కొన్నారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాదులు, వారి స్థావరాలను అంతం చేయడమే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ ను భారత్ చేపట్టగా.. ఆ సమయంలో పాకిస్థాన్‌కు తుర్కియే అనుకూలంగా వ్యవహరించిన సంగతి తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడి జరిగిన తర్వాత ప్రపంచమంతా ఉగ్రవాదుల చర్యలను ఖండిస్తున్న సమయంలో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ను ఎర్డోగాన్ కలిశారు. ఆ దేశానికి వత్తాసు పలికారు. పహల్గాం ఉగ్రదాడిని ఖండించలేదు సరికదా.. మృతిచెందిన పర్యాటకుల కుటుంబాలకు సానుభూతి కూడా వ్యక్తం చేయడానికి ఇష్టపడలేదు. ఎర్డోగాన్ ప్రభుత్వం తీరుపై మన దేశంలో తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. 'బాయ్‌కాట్ తుర్కియే' పేరుతో సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం జరిగింది.

# విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' రిలీజ్ వాయిదా..!



విజయ్ దేవరకొండ హీరోగా దర్శకుడు గౌతమ్ తిన్ననూరి తెరకెక్కిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ డ్రామా మూవీ కింగ్‌డమ్. ఈ మూవీ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో సినిమాకు సంబంధించి మేకర్స్ కీలక అప్‌డేట్‌ని మేకర్స్ అందించారు. ఈ మూవీ రిలీజ్‌ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని వెల్లడించింది. ముందుగా ప్రకటించిన తేదీ ప్రకారం ఈ మూవీ మే 30న విడుదల కావాల్సింది. ఈ మూవీని జులై 4న విడుదల చేయనున్నట్లు నిర్మాణ సంస్థ వెల్లడించింది. కింగ్‌డమ్ మూవీని మే 30న విడుదల చేయాలని ఎంతో ప్రయత్నించామని.. కానీ, ఇటీవల దేశంలో ఊహించని ఘటనలు జరిగాయని పేర్కొంది.

దేశంలోని వాతావరణం కారణంగా, ప్రమోషన్‌లు కష్టంగా మారాయని.. ఈవెంట్స్ నిర్వహించడం సరికాదని వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. జులై 4న మూవీని విడుదల చేస్తామని సితార ఎంటర్‌టైన్‌మెంట్ ప్రకటించింది. మూవీ ఆలస్యంగా వచ్చినా అభిమానుల ప్రేక్షకుల అంచనాలకు తగ్గకుండా ఉంటుందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. ఇప్పటికే విడుదలైన మూవీకి స్పందించిన స్పెషల్ వీడియోకు మంచి స్పందన వచ్చింది. దాంతో మూవీనిపై భారీ అంచనాలున్నాయి. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ మూవీలో హీరోయిన్‌గా భాగ్యశ్రీ బోర్సే నటిస్తున్నది. సత్యదేవ్ కీలకపాత్రలో నటిస్తున్నాడు. అనిరుధ్ రవిచంద్ర మ్యూజిక్ అందిస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్‌ను హైదరాబాద్, విశాఖపట్నం, కేరళ, శ్రీలంకలో చిత్రీకరించినట్లు సమాచారం.

# రణ్‌బీర్‌ను బాయ్‌కాట్ చేసే ధైర్యం ఎవరికీ లేదు: దర్శకుడు



బాలీవుడ్‌లోని తాజా పరిస్థితులపై దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. బాలీవుడ్‌లోని దర్శక – నిర్మాతలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. హిందీ ఫిల్మ్ మేకర్స్‌కు నటీనటులపై కోపం ఉన్నా.. వాళ్లు ధైర్యం చేసి బయటకు వచ్చి చెప్పలేరన్నారు. ముఖ్యంగా 'యానిమల్' చిత్రానికి వచ్చిన విమర్శలపై ఆయన వ్యాఖ్యలు చేశారు. ఆ సినిమా విడుదలైనప్పుడు కేవలం దర్శకుడు సందీప్ రెడ్డి వంగా నే టార్గెట్ చేయడాన్ని ఆయన తప్పుపట్టారు. రణ్‌బీర్ కపూర్ ను విమర్శించే ధైర్యం ఇండస్ట్రీలో ఎవరికీ లేదని వ్యాఖ్యానించారు.

'యానిమల్' చిత్రానికి సందీప్‌నే తప్పుపట్టడంపై మాట్లాడుతూ రణ్‌బీర్‌ను విమర్శించే ధైర్యం ఎవరికీ లేదని.. ఇండస్ట్రీలో అతడు ఎంతో పవర్‌ఫుల్ అని తెలిపారు. "అతడికి వ్యతిరేకంగా మాట్లాడే ధైర్యం ఎవరికైనా ఉందా. అతడిని విమర్శించేవారు ఎవరు? ఒక్కసారి ప్రయత్నించమని చెప్పండి. నేను సవాలు చేస్తోన్న నటీనటుల గురించి తప్పుగా మాట్లాడని ఒక్క దర్శక–నిర్మాతను చూపించండి. ఎవరినీ చూపించలేరు. ఎందుకంటే ప్రతిఒక్కరూ ఏదో ఒక సమయంలో ఎవరో ఒకరిని తిట్టినవారే. కాకపోతే పబ్లిక్‌లో మాత్రం మాట్లాడే ధైర్యం చేయరు. కాబట్టి, వాళ్లు ఇబ్బందిపడక తప్పదు. దారుణంగా యాక్ట్ చేసినా రూ.150 కోట్లు చెల్లిస్తారు. తమ అదృష్టాన్ని కూడా నటీనటులకే కట్టబెడతారు. అందుకే బాలీవుడ్‌కు దూరంగా ఉండాలనిపిస్తుంది" అని వివేక్ తెలిపారు. నిజమైన స్టార్స్‌తో తనకు ఏ ఇబ్బంది లేదన్నారు. కెరీర్ పరంగా ఏమీ సాధించకుండా స్టార్ అనే ట్యాగ్ పెట్టుకొని చలామణి అయ్యే నటీనటులంటేనే తనకు నచ్చదన్నారు.

ఇదే విషయంపై గతంలో సందీప్ రెడ్డి వంగా మాట్లాడారు. "యానిమల్'ను విమర్శించినవారంతా రణ్‌బీర్‌ను తెలివైన వ్యక్తి అని అన్నారు. ఎవరూ హీరోను విమర్శించలేదు. నాకు ఈ విషయంలో అసూయ లేదు. కానీ.. విషయం ఏమిటంటే.. వారంతా రణ్‌బీర్‌తో కలిసి పనిచేయాలనుకుంటున్నారని నాకు స్పష్టంగా అర్థమైంది. నేను పరిశ్రమకు కొత్త కాబట్టి నన్ను విమర్శించడం చాలా సులభం. యానిమల్‌ను విమర్శించిన వారంతా రణ్‌బీర్‌తో సినిమా చేయాలనుకుంటున్నారు కాబట్టే అతడిని ఏమీ అనలేదు. ఇది నిజం" అని అన్నారు.

# ఆమిర్‌ఖాన్ కొత్త చిత్రం.. బాయ్‌కాట్ అంటోన్న నెటిజన్లు

బాలీవుడ్ నటుడు ఆమిర్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న సరికొత్త చిత్రం 'సితారే జమీన్ పర్' స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో ఆర్.ఎస్ ప్రసన్న రూపొందిస్తున్నారు. మంగళవారం ఈ సినిమా ట్రైలర్ విడుదలైంది. దీనిపై నెటిజన్లు భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. బాస్కెట్‌బాల్ కోచ్ గుల్షన్ పాత్రలో ఆమిర్ ఖాన్ నటన బాగుందని, ట్రైలర్‌లోని సన్నివేశాలు మనసుని హత్తుకునేలా ఉన్నాయని పలువురు అంటున్నారు. మరికొంతమంది మాత్రం 'ఛాంపియన్స్'తో దీనిని పోల్చి చూస్తున్నారు. 'ఛాంపియన్స్'లోని సన్నివేశాలు ఈ ట్రైలర్‌లోని సీన్స్ ఒకేలా ఉన్నాయని కామెంట్స్ చేస్తున్నారు. 'ఛాంపియన్స్'ను కాపీ కొట్టారంటూ విమర్శిస్తున్నారు.

**బాయ్‌కాట్ అంటోన్న నెటిజన్లు..:**

'సితారే జమీన్ పర్' ట్రైలర్ విడుదల నేపథ్యంలోనే ఆమిర్ ఖాన్ పెట్టిన పోస్ట్ అంతటా చర్చకు దారి తీసింది. భారత్ – పాక్ ఉద్రిక్తతల వేళ మౌనంగా ఉన్న ఆమిర్ ఖాన్ ఈ సినిమా ట్రైలర్ విడుదలకు కొన్ని గంటల ముందు 'ఆపరేషన్ సిందూర్' గురించి పోస్ట్ చేయడాన్ని నెటిజన్లు తప్పుపడుతున్నారు. "ఎంతో కీలకమైన ఈ విషయం గురించి మీరు చాలా త్వరగా మాట్లాడారు కదా" అని కామెంట్స్ పెట్టారు. సినిమా ప్రమోషన్స్ కోసమే ఆయన ఇప్పుడు స్పందించారన్నారు. ఈ మేరకు ఆయన నటించిన ఈ చిత్రాన్ని బాయ్‌కాట్ చేయాలంటూ ఎక్స్ వేదికగా వరుస సందేశాలు పెడుతున్నారు. 'లాల్ సింగ్ చడ్డా' తర్వాత ఆమిర్ ఖాన్ నటిస్తోన్న చిత్రమిది. 2018లో విడుదలైన స్పానిష్ చిత్రం 'ఛాంపియన్స్'ను ఆధారంగా చేసుకుని ఈ సినిమా రూపొందిస్తున్నారు. దివ్య నిధి శర్మ కథ అందించారు. ఆమిర్‌ఖాన్ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తోంది. జెనీలియా కీలక పాత్రలో నటిస్తున్నారు. బాస్కెట్‌బాల్ కోచ్ అయిన గుల్షన్ (ఆమిర్‌ఖాన్) మానసికంగా సవాళ్లు ఎదుర్కొంటున్న కొంతమందిని ప్లేయర్స్‌గా తీర్చిదిద్దాల్సి వస్తుంది? మరి గుల్షన్ వాళ్లకు ఎలా శిక్షణ ఇచ్చాడు? ఈ క్రమంలో అతడికి ఎదురైన సవాళ్లేంటి? అన్నది చిత్ర కథ. జూన్ 20న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.



# విద్యావేత్తగా కీర్తి?

పాత్ర ఏదైనా తన నటనతో మెప్పించే కథానాయిక కీర్తి సురేశ్ .. 'బేబీ జాన్'తో ఇటీవలే బాలీవుడ్‌లో అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. దీని తర్వాత హిందీలో మరో ప్రాజెక్టు కోసం పలువురు దర్శకనిర్మాతలు ఆమెతో చర్చలు చేస్తున్నట్లు కొన్ని రోజులుగా నెట్టింట్లో వార్తలు సందడి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు మరో ఆసక్తికర విషయం బయటికొచ్చింది. దేశంలోని ప్రస్తుత విద్యా వ్యవస్థపై రూపొందుతున్న ఓ చిత్రంలో బాలీవుడ్ కథానాయకుడు రాజ్‌కుమార్ రావుతో కలిసి కీర్తి నటించనున్నట్లు సమాచారం. ఇంకా పేరు ఖరారు కాని ఈ ప్రాజెక్టును రాజ్ తన సొంత నిర్మాణ సంస్థపై తీర్చిదిద్దుతున్నారని తెలుస్తోంది. "ప్రస్తుతం విద్యను ఒక వ్యాపారంలా చేస్తున్నారు. ఈ వ్యవస్థలోని కుంభకోణాల్ని బయటపెట్టే విద్యావేత్తగా శక్తిమంతమైన పాత్రలో కనిపించనుంది కీర్తి. 'సెక్టార్ 36'ఫేమ్ ఆదిత్య నింబాల్కర్ దర్శకత్వం వహిస్తున్నారు. జూన్‌లో ముంబయిలో చిత్రీకరణ ప్రారంభం కానుంద"ని కీర్తి సన్నిహిత వర్గాలు తెలిపాయి.



Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com